వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, నవంబరు 20, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## గాజాపై విరుచుకుపడిన ఇజ్రాయెల్



జెరూసలేం: పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. గాజాను టార్గెట్ చేసి ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడింది. ఇజ్రాయెల్ ఐడీఎఫ్ దాడుల్లో 34 మంది చనిపోయినట్టు గాజా డిఫెన్స్ ఏజెన్సీ వెల్లడించింది. దాడులకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి.



## మారేడుమిల్లి అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్

- మృతుల్లో అగ్రనేత దేవ్‌జీ!
- ఏడుగురు మావోయిస్టుల మృతి
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీలోకి మావోయిస్టుల చొరబాట్లు పెరిగాయన్న పోలీసులు

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ కూడా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా విజయవాడలో ధ్రువీకరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, వారిని ఏరివేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన

(మిగతా 2వ పేజీలో)

## కోటిమంది మహిళలకు
# చీరల పంపిణీ లక్ష్యం

- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ ప్రారంభం
- రెండు విడతల్లో కోటి మంది మహిళలకు చీరల పంపిణీ లక్ష్యం
- 2034 నాటికి కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పం
- మహిళా సంఘాల ఉత్పత్తులకు అమెజాన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ ప్రయత్నాలు
- పంపిణీని పండుగలా నిర్వహించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్: మహిళలు గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో 'తెలంగాణ సారె' కార్యక్ర మాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వెల్లడించారు. "ప్రజా ప్రభుత్వం మహిళల ఎదుగుదలకు అత్యంత ప్రాధాన్యంనిస్తూ, వారిని ప్రతి స్థాయిలో ప్రోత్సహిస్తూ పలు పథకాలు అమలు చేస్తోంది. పుట్టింట్లో సోదరులు సారె పెట్టే సంప్రదాయాన్ని గుర్తు చేస్తూ, రాష్ట్రంలోని ప్రతి అర్హ మహిళను చెల్లెల్లాగా భావించి చీర అందిస్తున్నాం" అని ఆయన అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా బుధవారం నెక్లెస్ రోడ్డులోని ఆమె విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల అర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులతో కలిసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల నాయకులతో మాట్లాడిన రేవంత్ ఈ పథకం ఉద్దేశాలను వివరించారు. తర్వాత సచివాలయం నుంచి జిల్లాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్‌హెచ్‌జీ సభ్యులతో కూడా మాట్లాడారు. ఇందిరాగాంధీ ధైర్యం, దూరదృష్టి భారత్‌కు ప్రపంచంలో గుర్తింపు తెచ్చిందని చెప్పిన సీఎం, ఆమె స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వ పరిపాలన కొనసాగుతోందని తెలిపారు. "2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ఆర్టీసీ బస్సుల్లో

(మిగతా 2వ పేజీలో)

## మావోయిస్టులు లొంగిపోవాలి..
## మావోయిస్టు దళ మాజీ సభ్యుడు
## మల్లోజుల వేణుగోపాల్

హైదరాబాద్ నవంబర్ 19 : మావోయిస్టులు లొంగిపోవాలని కోరుతున్నట్లు మావోయిస్టు దళ మాజీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పిలుపు నిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యం లో మల్లోజుల వీడియో సందేశం పంపారు.నిన్నటి ఎన్‌కౌంటర్‌లో హిడ్మా సహా ఆరుగురు చనిపోవడం బాధాకరం అని మల్లోజుల పేర్కొన్నారు. మావోయిస్టులు లొంగిపో వాలని కోరుతున్నాను అని చెప్పారు. మారిన పరిస్థి తుల దృష్ట్యా సాయుధ పోరాటం కొనసాగించలేం. ప్రజల్లో చేరి పోరాటం చేయాలని కోరుతున్నా. ప్రజల్లో ఉండి రాజ్యాంగబద్ధంగా పోరాటం సాగించాలి. పరిస్థి తులు మారుతున్నాయి.. దేశం కూడా మారుతోంది. ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతు న్నారు. ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతో పాటు పలువురి ప్రాణా లు పోయాయి. మావోయిస్టులు ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించింది అని మల్లోజుల పేర్కొన్నారు. లొంగి పోవాలనుకునే మావోయిస్టులు నన్ను సంప్రదించొచ్చు. నా ఫోన్ నంబర్ 8856038533 కు సంప్రదించవచ్చు అని మల్లోజుల సూచించారు.



## హెచ్1-బీ వీసాలపై యూటర్న్..

ట్రంప్ వ్యాఖ్యలతో భారతీయ నిపుణులకు ఊరట

విదేశీ టెక్ నిపుణులను అమెరికాకు స్వాగతిస్తామన్న ట్రంప్

# లవ్ ఆల్.. సర్వ్ ఆల్..




**అనంతపురం, వాయిస్ టుడే నవంబర్ 19**

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఆధ్యాత్మిక శోభ కనిపి స్తోంది. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఇవాళ్టి నుంచి 23 వరకు ఘనంగా జరగనున్నాయి. పుట్టపర్తి పుం వీధులు సాయి నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఈ కార్య క్రమాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి బాబా నిలిచారన్నారు. సత్యసాయి బాబా ప్రేమ సూత్రాలు ప్రపంచం మొత్తం వినిపిస్తున్నాయిః ప్రధాని మోదీమానవ సేవయే.. మాధవ సేవ అన్న సత్యసాయి బాబా ప్రేమ సూత్రాలు ప్రపంచం మొత్తం వినిపిస్తున్నాయని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి బాబా నిలిచారన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తోంది. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఇవాళ్టి నుంచి 23 వరకు ఘనంగా జరగనున్నాయి. పుట్టపర్తి పురవీధులు సాయి నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఈ కార్యక్రమాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సత్యసాయి బోధనలు ప్రపంచానికి సన్మార్గం చూపాయని ప్రధాని మోదీ అన్నారు. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం.. వేలాది జీవితాలను మార్చేసిందన్నారు. ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన స్ఫూర్తి.. లక్షల మందిని సేవా మార్గంలో మళ్లించిందన్నారు. సమాజ సేవకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన సత్యసాయి.. తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉందన్న ప్రధాని.. సత్యసాయి స్థాపించిన సంస్థలన్నీ

(మిగతా 2వ పేజీలో)



## 2026 మార్చి నాటికి మావోయిస్టులు అంతం..

**కరీంనగర్, నవంబర్ 19 వాయిస్ టుడే**

దళిత, గిరిజన, ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అమాయక నక్సలైట్లు అడవుల్లో ప్రాణాలు కోల్పోతుంటే, మరోవైపు ఈ అర్బన్ నక్సలైట్లు మాత్రం ఆస్తులు కూడగట్టుకుని, ప్రభుత్వ నామినేటెడ్, కమిషన్ పదవుల్లో కొనసాగుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే తమ సిద్ధాంతమని పదేపదే చెప్పుకునే అర్బన్ నక్సలైట్లు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని సూటిగా ప్రశ్నించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు ఆపై స్థాయి నాయకుల సమావేశంలో పాల్గొనేందుకు హుజురాబాద్ విచ్చేసిన సందర్భంగా నక్సలిజం, అర్బన్ నక్సలైట్లపై తీవ్రంగా స్పందించారు. మావోయిజంపై బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తూ, అధికారంలో ఉన్నా లేకున్నా మావోయిజానికి బీజేపీ వ్యతిరేకమని, తుపాకీ ద్వారా రాజ్యాధికారం అసాధ్యం. ప్రజలు దాన్ని హర్షించబోరని తాము మొదటి నుంచీ చెబుతూ వస్తున్నామని, నేడు అదే నిజమైందని అన్నారు. మావోయిస్టుల పేరుతో అమాయకులను బలి తీసుకున్నారని, అమాయక పిల్లలను రెచ్చగొట్టి వారి ప్రాణాలను బలిగొనడానికి ప్రధాన కారణం అర్బన్ నక్సల్స్ మాత్రమేనని ఆయన నొక్కి చెప్పారు. ఈరోజు చనిపోయిన కుటుంబాలకు ఈ అర్బన్ నక్సల్స్ ఏం జవాబు చెబుతారని ప్రశ్నించారు. పిల్లలు చనిపోతే తల్లిదండ్రుల గుండె ఎంతగా శోకిస్తుందో, భర్త చనిపోతే భార్య, భార్య చనిపోతే భర్త

(మిగతా 2వ పేజీలో)

## పంచాయతీ ఎన్నికలకు..
## నవంబర్ 25 కల్లా
# నోటిఫికేషన్!

- రిజర్వేషన్లపై 2 రోజుల్లోగా డెడికేటెడ్-కమిషన్ నుంచి ప్రభుత్వానికి నివేదిక.
- పార్టీ పరంగా బీసీలకు 42% కోటా ఇచ్చేందుకు ఇప్పటికే కేబినెట్ నిర్ణయం




హైదరాబాద్: రాష్ట్ర కేబినెట్ నిర్ణయంతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకున్నది. సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు రెండు రోజుల్లోగా డెడికేటెడ్ కమిషన్ 50 శాతంలోపు రిజర్వేషన్లతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నది. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి అందిన వెంటనే..పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపి రిజర్వేషన్లను ఫైనల్ చేసి పబ్లిష్ చేస్తుంది. ఆ తర్వాత ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల గెజిట్ జాబితా ఇచ్చి, ఈ నెల 25వ తేదీ కల్లా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితా ఉండేలా ఇవ్వాలని

(మిగతా 2వ పేజీలో)

# లవ్ ఆల్.. సర్వ్ ఆల్..

ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యసాయి స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, క్రికెటర్ సచిన్, సినీ నటి ఐశ్వర్య రాయ్ తదితరులు పాల్గొన్నారుఅంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయంలో ల్యాండ్ అయిన మోదీకి గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి కాసేపట్లో ప్రధాని సత్యసాయి బాబా మహాసమాధికి రోడ్డు మార్గాన చేరుకున్నారు. శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్న ప్రధాని మోదీ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రైతులకు అందించే గోదాన కార్యక్రమంలో భాగంగా నలుగురు రైతులకు గోవులను దానం చేశారు. ఆ తర్వాత సాయి కుల్వంత్ సభా మందిరంలో ప్రధాని మోదీకి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రధాని తిలకించారు.



### కన్ఫ్యూజన్ లో ఉన్నప్పుడు...బాబా మార్గం చూపారు

శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఆయన తోపాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్. క్రికెటర్ సచిన్, సినీ నటి ఐశ్వర్యారాయ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. శ్రీసత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్న ప్రధాని మోదీ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రైతులకు అందించే గోదాన కార్యక్రమంలో భాగంగా నలుగురు రైతులకు గోవులను దానం చేశారు. ఆ తర్వాత సాయి కుల్వంత్ సభా మందిరంలో ప్రధాని మోదీకి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. హిల్ వ్యూ స్టేడియంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను ప్రధాని తిలకించారు.అటు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐశ్వర్యరాయ్.. సత్యసాయి సేవా తత్వాన్ని గుర్తు చేసుకున్నారు. మానవసేవే మాధవ సేవ అని సత్యసాయి చెప్పారని ఐశ్వర్యరాయ్ గుర్తు చేసుకున్నారు. చదువే మనిషిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందన్నారు. బాల వికాస్ పేరుతో ఎన్నో వేలమంది పిల్లలను చదివిస్తున్నారు. లక్షల మందికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్నారు. సత్యసాయి ఆర్గనైజేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని ఐశ్వర్యరాయ్ ప్రశంసించారు.పుట్టపర్తి అనేది లక్షల మందికి స్ఫూర్తినిచ్చే ప్రాంతమని క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అన్నారు. సత్యసాయి నుంచి నేను ఎంతో నేర్చుకున్నానన్న సచిన్, చిన్నప్పుడు నా హెయిర్‌స్టైల్ చూసి నన్ను చిన్న సత్యసాయి అనేవారన్నారు. 1997 నుంచి సత్యసాయితో అనుబంధం ఉందని సచిన్ గుర్తు చేసుకున్నారు. ఎన్నోసార్లు పుట్టపర్తికి వచ్చి బాబా ఆశీర్వాదం తీసుకున్నానని, కన్ఫ్యూజన్‌లో ఉన్నప్పుడు నాకు బాబా సరైన మార్గం చూపారన్నారు. ఎదుటివారిని ఎప్పుడూ జడ్జ్ చేయొద్దని, వీలైనంత మేరకు అర్థం చేసుకోవాలని బాబా చెప్పేవారన్నారు. 2011లో నేను లాస్ట్ వరల్డ్ కప్ ఆడే సమయంలో బాబా నాకు ఫోన్ చేసి ధైర్యం చెప్పారని సచి టెండూల్కర్ అన్నారు.

### ప్రేమ,సేవకు ప్రతిరూపం

ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ప్రేమ, సేవ, శాంతి, పరిష్కారానికి బాబా నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. పుట్టపర్తిలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా సేవలను స్మరించుకుంటూ ప్రధాని రూ.100 విలువైన స్మారక నాణేన్ని, ప్రధాని మోదీతో కలిసి సీఎం చంద్రబాబు స్మారక తపాలా బిళ్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఆయన శత జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. "లవ్ ఆల్, సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్" అనేది సత్యసాయి చూపిన మార్గమని, విశ్వశాంతి, సకల జనుల సంతోషం అనే ఉన్నత భావనతో ఆయన జీవించారని గుర్తుచేశారు. "మానవ సేవే మాధవ సేవ" అని కేవలం బోధించడమే కాకుండా, దాన్ని ఆచరించి ఫలితాలు చూపించిన మహనీయుడు బాబా అని పేర్కొన్నారు. ప్రేమ ఒక్కటే మతమని, హృదయం ఒక్కటే భాష అని, మానవత్వమే కులమని చాటిచెప్పారని, ఆయన బోధనలతో నాస్తికులను సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలను తన మనో దర్శనంతో ప్రభావితం చేశారని అన్నారు.బాబాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, భక్తులను ఆయన ఎంతో ప్రేమగా 'బంగారూ' అని పిలిచే పిలుపు ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ కార్యక్రమాలపై బాబా పలుమార్లు తనతో చర్చించారని నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించిన ఘనత సత్యసాయిదని అన్నారు. నేడు 102 సత్యసాయి విద్యాలయాల ద్వారా సుమారు 60,000 మంది విద్యార్థులు ఉత్తమ విద్యను పొందుతున్నారని వివరించారు.అదేవిధంగా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రులు, మొబైల్ క్లినిక్‌ల ద్వారా ప్రతిరోజూ వేలాది మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చడానికి ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టైనా ప్రాజెక్టును పూర్తి చేయాలని బాబా సంకల్పించారని చంద్రబాబు ఓ ముఖ్యమైన విషయాన్ని గుర్తుచేశారు. ఈ విషయం తెలిసిన భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోట్లాది రూపాయల విరాళాలు ఇచ్చారని, దీంతో రూ.550 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని 1600 గ్రామాలకు, 30 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీరు అందిందని వివరించారు. చెన్నై తాగునీటి పథకం ఆధునికీకరణకు రూ.250 కోట్లు వెచ్చించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని, ఆయన స్ఫూర్తిని, చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### సత్యసాయి ఒక అరుదైన ఆధ్యాత్మిక శక్తి: పవన్ కల్యాణ్

ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యసాయి బాబాను 'ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన ఆధ్యాత్మిక శక్తి'గా అభివర్ణించారు. అనంతపురం జిల్లాలో ఆయన జన్మించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు. విదేశాల్లో సైతం సత్యసాయికి లక్షలాది మంది భక్తులు ఉండటం గర్వకారణమన్నారు. ప్రభుత్వాలు ఆలోచించకముందే జల్‌జీవన్ మిషన్ తరహాలో సామాన్యులకు తాగునీరు అందించిన మహనీయుడని కొనియాడారు. సచిన్ తెందూల్కర్ వంటి ప్రముఖులతో పాటు ఎందరో ఐఏఎస్ అధికారులు సైతం ఆయన ప్రభావానికి లోనయ్యారని గుర్తుచేశారు. సత్యసాయి బాబా స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# కోటిమంది మహిళలకు చీరల పంపిణీ లక్ష్యం

ఉచిత ప్రయాణం అమలు, 1,000 బస్సుల యాజమాన్యం మహిళలకు అప్పగించడం, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పెట్రోల్ బంకులు, వడ్డీ లేని రుణాలు, రాయితీ సిలిండర్లు ం ఇవన్నీ మహిళల అభివృద్ధికే" అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గుర్తుచేసిన రేవంత్ వైఎస్సార్ కాలంలో 25 లక్షల ఇళ్లు నిర్మించగా, ప్రస్తుత ప్రభుత్వం 4.5 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపి ఒక్కింటికి రూ.5 లక్షల సాయం అందిస్తున్నట్లు చెప్పారు. స్కూల్ యూనిఫాంలు కుట్టే పనిని అప్పగించడం వల్ల మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు బాధ్యత కూడా మహిళా సంఘాలకే అప్పగించామని అన్నారు. "ఇప్పుడు 'తెలంగాణ సారె' పేరుతో రెండు విడతల్లో కోటి మంది మహిళలకు చీరలు అందజేస్తున్నాం" అని వివరించారు.చీరల సరఫరా పూర్తిగా రాకపోవడంతో మొదటి విడత పంపిణీని డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో చేయనున్నట్లు, మిగతా 35 లక్షల చీరల పంపిణీని మార్చి 1–8 మధ్య పట్టణాలు, మున్సిపాలిటీలు, జీహెచ్‌ఎంసీ పరిధిలో నిర్వహించనున్నట్లు సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు మహిళలకు ఆశలు పెంచి వంచించిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. "చీరల పంపిణీ పూర్తి బాధ్యతను మంత్రి సీతక్కకు అప్పగిస్తున్నాను. ఒక్క మహిళ కూడా మిగలకుండా పర్యవేక్షించాలి" అని ఆదేశించారు.మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారిణులు సహా అందరికీ కూడా చీరలు ఇవ్వాలని, అయితే వారి వాటికి బిల్లులు తీసుకోవాలని సూచించారు. "రాష్ట్రంలోని మహిళా ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారిణులు ఈ చీరలు ధరించి బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసి ఫోటోలు అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించాలి" అని సీఎం అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను అమెజాన్ వంటి ఈ–కామర్స్ సంస్థల ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, 'మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి' పేరుతో చీరల పంపిణీని పండుగలా నిర్వహించాలి. చీర ఇస్తున్నప్పుడు ఆధార్ నంబరు నమోదు చేసి ముఖ గుర్తింపు చేపట్టాలి" అని సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని, రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ చీరలు అందుతున్నాయని చెప్పారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక క్రమశిక్షణ వల్లే బ్యాంకులు స్వయంగా రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐదు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లకు సీఎం స్వయంగా చీరలు అందజేశారు. మంత్రులు సీతక్క, సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, సలహాదారు నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ముఖ్యకార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ సమయంలో నారాయణపేట్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతిని సీఎం పెట్రోల్ బంక్ నిర్వహణపై ప్రశ్నించగా, నెలకు రూ.4 లక్షల ఆదాయం వస్తోందని ఆమె తెలిపింది. దీనిని ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా చూపాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య మాట్లాడుతూ చీరల డిజైన్లు ఎంతో ఆకట్టుకున్నాయని, 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు తమకు నచ్చాయని తెలిపారు. కుమ్రుంభీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి ఇందిరా మహిళా శక్తి చీరలు ఇవ్వడం వల్ల యూనిఫాం వచ్చినట్టుగా అనిపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.



# నేటి నుంచి కొత్త వైన్‌షాపుల లైసెన్సుల జారీ

### డిసెంబర్ 1 నుంచి వైన్‌షాపులు కొత్త యజమానుల చేతుల్లోకి

### రాష్ట్రవ్యాప్తంగా 2,620 షాపులకు లైసెన్సుల మంజూరు

రాష్ట్రంలో 2025–27 ఎక్సైజ్ పాలసీ అమల్లోకి రానుండడంతో కొత్త వైన్‌షాపుల లైసెన్సుల జారీ ప్రక్రియకు ఎక్సైజ్ శాఖ గురువారం నుంచి శ్రీకారం చుట్టింది. డ్రాలో దక్కిన షాపుల యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించిన వెంటనే లైసెన్సులు ఇవ్వాలని కమిషనర్ సి. హరికిరణ్ జిల్లా అధికారులకు ఆదేశించారు. డిసెంబర్ 1 నుండి వైన్‌షాపులపై కొత్త లైసెన్సీల అధికారం అమలులోకి రానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 వైన్‌షాపులకు కొత్త లైసెన్సులు మంజూరు చేయనుండగా, తొలి విడత లైసెన్సు ఫీజులు చెల్లించిన తరువాతే మద్యం విక్రయాలకు అనుమతి ఇవ్వబడనుంది. రంగారెడ్డి ఎక్సైజ్ జిల్లాలోని 514 మద్యం దుకాణాల లైసెన్సుల జారీపై డిప్యూటీ కమి షనర్ పి. దశరథ్ నాంపల్లి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. లైసెన్సుల జారీకి అనుసరించాల్సిన విధానాలను దశరథ్ వివరించారు. 30వ తేదీతో పాత లైసెన్సుల గడువు ముగియనుండు నేపథ్యంలో ప్రస్తుతం పనిచేస్తున్న షాపులకు సంబంధించిన బకాయిల వసూళ్లపై కూడా శాఖ దృష్టి సారించింది. మద్యం అమ్మకాలు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని, ఈ మధ్యకాలంలో విక్రయాలు తగ్గకుండా చూడాలని ఫీల్డ్ సిబ్బందికి సూచనలు అందాయి. కొత్త లైసెన్సులు రాని పాత యజమానులు అక్రమాలకు పాల్పడకుండా కట్టడి చేయాలని, వైన్‌షాపులు, బార్ల బకాయిలను పూర్తిగా వసూలు చేయాలని, అన్ని బార్లు సమయానికి రిన్యువల్ అయ్యేలా చూడాలని శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటీఎఫ్ బృందాలు ఎక్సైజ్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది.



# 2026 మార్చి నాటికి మావోయిస్టులు అంతం..

ఎంత దు:ఖానికి గురవుతారో ఈ అర్బన్ నక్సల్స్‌కు తెలియదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తాను అర్బన్ నక్సలైట్ల విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉంటానని బండి సంజయ్ పునరుద్ఘాటించారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా రెచ్చగొడుతున్న అర్బన్ నక్సల్స్ అమాయక మావోయిస్టుల చావుకు మీరే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. పౌర హక్కుల సంఘం నాయకులతో సహా ఈ అర్బన్ నక్సల్స్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పాలకులు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే, ప్రజలకు నష్టం జరిగితే ఉద్యమాలు చేయాలనేది మీ సిద్ధాంతం అయినప్పుడు, అట్లాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో, కమిషన్ పోస్టుల్లో ఎలా భాగస్వాములయ్యారని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తామన్న హామీ, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ హామీ, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన అనేక హామీలు ఇచ్చారా అని నిలదీశారు. అందుకే అర్బన్ నక్సల్స్ పైరవీలు చేస్తూ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆస్తులు కూడగట్టుకుంటున్నారని తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ భారతదేశాన్ని ఆర్థిక ప్రగతిలో 4వ స్థానానికి చేర్చిందని, విదేశాధి నేతలే మోదీకి సాష్టాంగ పడుతుంటే ఈ అర్బన్ నక్సల్స్‌కు కన్పించదా అని ప్రశ్నించారు. అడవుల్లోని అన్నలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, అర్బన్ నక్సల్స్ మిమ్ముల్ని రెచ్చగొడుతున్నారని, వాళ్లు ఆస్తులు కూడగడుతూ పదవులు అనుభవిస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒక్క మాట ఇస్తే తప్పరని, వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు. దయచేసి నక్సలైట్లంతా లొంగిపోవాలని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సాయం అందిస్తామని, వారు సంతోషంగా జీవించవచ్చని హామీ ఇచ్చారు. నక్సలిజాన్ని ఎవరు సమర్థించినా వాళ్లు కూడా నేరస్తులేనని, మావోయిస్టులే తుపాకులు వదిలి జన జీవన స్రవంతిలో కలుస్తుంటే, అందుకు భిన్నంగా అర్బన్ నక్సల్స్ తుపాకులు పట్టండి, మావోయిస్టుల్లో చేరండి అంటే ఊరుకుంటామా, అది సమర్థనీయమా అని ప్రశ్నించి, వారి విజ్ఞతకే ఆ నిర్ణయాన్ని వదిలేస్తున్నానని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# పంచాయతీ ఎన్నికలకు.. నవంబర్ 25 కల్లా నోటిఫికేషన్!

రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ మేరకే రిజర్వేషన్లు ఖరారు చేసి పంపిస్తామని ఎన్నికల సంఘానికి ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన టైంలోనే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు లాంటివన్నీ సిద్ధంగా ఉన్నాయి. మరోసారి వీటిపై రివ్యూ చేసుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకు వెళ్లనున్నది.

### 3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు:

మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్‌కు ఐదు రోజులలోపే గ్యాప్ ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్ కమిషన్ పంచాయతీ ఎన్నికల కోసం గతంలోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా.. ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తుపై జరగవు. ఆయా అభ్యర్థులకు పార్టీలు మద్దతు మాత్రమే ఇస్తాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది.

### మిగతా పార్టీలపై ప్రభావం

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం మిగతా పార్టీలన్నింటిపై ప్రభావం చూపనున్నది. అనివార్యంగా ఇతర రాజకీయ పార్టీలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీలో బీసీలకు రిజర్వేషన్ల సందర్భంగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. ఇప్పుడు ఆ రకంగా అమలు చేయపోతే .. ఆ పార్టీలకు బీసీలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో చట్ట ప్రకారం ఇప్పటికే 22–23 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. దీనిని చట్టపరంగా 42 శాతంకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు హైకోర్టు స్టే ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ప్రకారం నడుచుకోవాలని సూచన చేసింది. ఈ క్రమంలో వచ్చే మార్చిలోగా పంచాయతీల్లో పాలక వర్గాలు కొలువుదీరకపోతే ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన దాదాపు రూ.3 వేల కోట్లు ల్యాప్స్ కానున్నాయి. ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో 50 శాతంలోపే రిజర్వేషన్లతో ఎన్నికలకు ప్రభుత్వం వెళ్తున్నది.

# హెచ్1-బీ వీసాలపై యూటర్న్..

## ట్రంప్ వ్యాఖ్యలతో భారతీయ నిపుణులకు ఊరట

### విదేశీ టెక్ నిపుణులను అమెరికాకు స్వాగతిస్తామన్న ట్రంప్

**అమెరికన్లకు శిక్షణ ఇచ్చేందుకే ఈ నిర్ణయమని స్పష్టీకరణ**

**తన వైఖరిపై సొంత పార్టీ నుంచే వ్యతిరేకత రావొచ్చని వ్యాఖ్య**

**ట్రంప్ వ్యాఖ్యలపై రిపబ్లికన్లలో భగ్గుమన్న అసమ్మతి**

**గతేడాది 70 శాతానికి పైగా వీసాలు పొందిన భారతీయులు**

వలసల విషయంలో తన కఠిన వైఖరికి భిన్నంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని టెక్నాలజీ పరిశ్రమల అభివృద్ధికి విదేశీ నిపుణుల అవసరం ఎంతో ఉందని, అమెరికన్లకు శిక్షణ ఇచ్చేందుకు వేలాది మందిని ఆహ్వానిస్తానని ఆయన స్పష్టం చేశారు. చట్టబద్ధమైన వలసలను తాను మనస్ఫూర్తిగా స్వాగతిస్తానని తెలిపారు. వాషింగ్టన్‌లో బుధవారం జరిగిన యూఎస్–సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరంలో ట్రంప్ మాట్లాడుతూ.. "అరిజోనాలో బిలియన్ల డాలర్ల పెట్టుబడితో భారీ కంప్యూటర్ చిప్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి, నిరుద్యోగులతో దాన్ని నడపలేరు. అందుకు నైపుణ్యం కలిగిన వేలాది మంది అవసరం. అలాంటి వారిని విదేశాల నుంచి తీసుకురావాల్సి ఉంటుంది. నేను వారిని స్వాగతిస్తాను" అని అన్నారు. ఈ విదేశీ నిపుణులు మన అమెరికన్లకు కంప్యూటర్ చిప్స్ తయారీ వంటి సాంకేతిక అంశాలపై శిక్షణ ఇస్తారని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల తన సొంత పార్టీలోని సంప్రదాయవాదులు, 'మాగా ' మద్దతుదారుల నుంచి కొంత వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. "నా స్నేహితుల నుంచి విమర్శలు రావొచ్చు. కానీ ఇది కూడా 'మాగా' కోసమే. విదేశీ నిపుణులు వచ్చి మన వాళ్లకు శిక్షణ ఇస్తారు" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలపై రిపబ్లికన్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మార్జోరీ టేలర్ గ్రీన్ వంటి నేతలు హెచ్1–బీ వీసాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన వైట్‌హౌస్, వీసా దుర్వినియోగాన్ని అరికట్టేందుకే లక్ష డాలర్ల దరఖాస్తు రుసుమును ప్రతిపాదించామని, ఇది అమెరికన్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతుందని తెలిపింది. 2024లో జారీ అయిన మొత్తం హెచ్1–బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే పొందడం గమనార్హం.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి

**సేవాదళ్ ఘన నివాళులు**

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు**



హైదరాబాద్ (వాయిస్ టుడే): భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఐరన్ మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. హైదరాబాద్‌లోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రధాన కార్యక్రమానికి సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నేతృత్వం వహించారు. పాల్గొన్న నేతలు, కార్యకర్తలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జితేందర్, దేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

"ఆమె దేశాన్ని బలపరిచిన నాయకురాలు, ధైర్యసాహసాలకు ప్రతీక. పేదల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన సామాన్యుల నాయకురాలు" అని అన్నారు. అలాగే, నేటి తరానికి ఇందిరా గాంధీ చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, నాయకత్వ గుణాలు ఆదర్శమని పేర్కొన్నారు.

"సేవాదళ్ కార్యకర్తలు ఆమె సిద్ధాంతాలను అనుసరించి ప్రజలకు సేవ చేయాలి" అని జితేందర్ పిలుపునిచ్చారు. ఇందిరా గాంధీ చేపట్టిన కీలక కార్యక్రమాలను ప్రస్తావించిన జితేందర్

**బ్యాంకుల జాతీయీకరణ:** పేదలు, రైతులు, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులోకి తెచ్చిన చారిత్రాత్మక నిర్ణయం.

**ప్రివీ పర్స్ రద్దు:** రాజవంశాలకు ఇచ్చే ప్రత్యేక సౌకర్యాలు నిలిపివేయడం ద్వారా సామాజిక సమానతకు నాంది పర్చడం.

**1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధ విజయం:** భారత రక్షణ శక్తి, ప్రపంచస్థాయి ప్రతిష్టను పెంచిన నాయకత్వం.

గ్రీన్ రివల్యూషన్ బలోపేతం: వ్యవసాయ ఆధునీకరణ, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదల కోసం తీసుకున్న కీలక చర్యలు.

**'గరీబీ హటావో' ఉద్యమం:** పేదల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు.

**అణుశక్తి అభివృద్ధి:** దేశ రక్షణ, శక్తి స్వావలంబన దిశగా తీసుకున్న ధైర్యవంతమైన అడుగులు.

కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర సమన్వయకర్తలు, యువజన విభాగం, మహిళా విభాగం నాయకులతో పాటు నూరలాది కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ నవంబర్ 19( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి ఎల్లమ్మ బండ పరిధిలో శెట్టి బలిజ శ్రీనివాస్ బావ అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వారితోపాటు గణపతి తదితర నాయకులు పాల్గొన్నారు.



## సురారంకాలని ఓం జెండా వద్ద గల చిరకాల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కోసం యంపి పండ్ నుండి 99 లక్షలు

కుత్బుల్లాపూర్ నవంబర్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ 130 సురారంకాలని ఓం జెండా వద్ద గల చిరకాల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం కోసం యంపి పండ్ నుండి 99 లక్షలు శాక్షన్ చేసిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేంద్ర అన్న డివిజన్ లోని సీనియర్ నాయకులు మారి గణేష్, బైండ్ల రాము, అంగిడి మల్లేష్, భీమరాజు, పులి బలరాం, రాచకొండ రాజు, మంద మహేష్ హైదరాబాద్ వాటర్ వర్క్స్ యండి అశోక్ రెడ్డి యంపి శాంక్సన్ లెటర్ ను వారి ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్ నందు యండి పిఏ ఇవ్వడం జరిగింది. వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది. పై సమస్య వల్ల కాలనీ ప్రజలు, స్కూల్ పిల్లలు, విధులకు వెల్లే మహిళలు రోడ్డు పై పారే డ్రైనేజీ వాటర్ వల్ల ప్రతిరోజు అనేక ఇబ్బందులు పడుతున్నారు, కావున దయచేసి వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది.

## క్రీడల్లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు

**వివిధ క్రీడలలో బంగారు, రజత పతకాలు కైవసం**

**అభినందించిన గీతం ఉన్నతాధికారులు**




పటాన్‌చెరు (వాయిస్ టుడే న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సంస్థకు కీర్తిని తెచ్చి పెడుతున్నారు. ఆయా ఈవెంట్లలో పతకాలను గెలుచుకుని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. చెన్నైలోని జేఎన్ఎల్ఎస్ లో జరిగిన 'ది చీఫ్ మినిస్టర్స్ ట్రోఫీ గేమ్స్' రాష్ట్ర స్థాయి పోటీలలో సీఎస్ఈ తొలి ఏడాది విద్యార్థి మందలపు శ్రీశాంత్ స్ట్రీట్ ఫైటర్ 6లో రజత పతకాన్ని సాధించారు.

మరో అద్భుతమైన విజయంలో, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి రుషికేశ్ మార్కా, హైదరాబాదులోని హైటెక్ సిటీలో నిర్వహించిన వీవైబీ యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్ 2025-26లో (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. అదే టోర్నమెంటులో పురుషుల డబుల్స్ లో బీబీఏ (ఎఫ్ఎం) తొలి ఏడాది విద్యార్థి ఆయుష్ తో కలిసి రజత పతకాన్ని కూడా సాధించారు. వీటిని అదనంగా, ఇటీవలే బీ.ఆర్క్. మొదటి సంవత్సరం విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల, భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీలలో 18 ఏళ్ల బాలికల రాష్ట్ర జట్టు ఈవెంటులో బంగారు పతకాన్ని గెలుపొందిన విషయం విదితమే.

గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి.ఆర్. శాస్త్రి, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి విజేతలను అభినందించడంతో పాటు వారి నిబద్ధత, కృషి, క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఈ విజయాలు విభిన్న అథ్లెటిక్ విభాగాలలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి, యువ ప్రతిభను పెంపొందించడానికి గీతం అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.



## భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

**సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన..**

**ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన..**

**నీలం మధు ముదిరాజ్..**

తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.

బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని చిట్కూల్ లోని ఆయన నివాసం వద్ద, పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్‌ని కలిసిన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధూ ఆదర్శ్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఈ సందర్భంగా ఎల్.ఐ.జి, ఎం.ఐ.జి కాలనీలలో రూ.2 కోట్లు వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, అన్నమయ్య ఎన్క్లేవ్‌లో సెంట్రల్ మీడియన్ నిర్మాణం, మాక్ సొసైటీ, ఎం.ఐ.జి మరియు అన్నమయ్య కాలనీలలో రూ.1 కోటి వ్యయంతో పార్క్ అభివృద్ధి, అలాగే ఎల్.ఐ.జి మరియు మాక్ సొసైటీలలో రూ.1 కోటి విలువైన నీటి డ్రెయిన్ నిర్మాణ పనుల ప్రతిపాదనలు కమిషనర్ కి సమర్పించారు. మొత్తం రూ.4 కోట్ల అంచనా వ్యయంతో సిద్ధం చేసిన ఈ అభివృద్ధి ప్రతిపాదనలను కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సానుకూలంగా స్వీకరించి, వెంటనే శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కి ఫార్వర్డ్ చేసి సంబంధిత ఆమోదాల కోసం సూచించారు అని కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ అభివృద్ధి కోసం మరిన్ని పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి కొనసాగుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు.

## మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : నిత్యం సమాజ సేవలో తమదైన స్థానాన్ని నిలబెట్టుకున్న MDR ఫౌండేషన్ ఇప్పటివరకు సుమారు 582 అనాధలకు అంత్యక్రియలు నిర్వహించింది. అలాగే ఎంతో మంది పేద, అభాగ్యులకు ఆర్థిక సహాయం, రేషన్ కిట్లు అందిస్తూ సేవలను కొనసాగిస్తోంది. ఈ సేవా కార్యక్రమాల భాగంగా, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఆర్థిక సహకారంతో మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరు నూతన మార్కెట్ సమీపంలో చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక వృద్ధురాలు కిందపడిన విషయం తెలిసిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో, ఆమెను ప్రభుత్వం ఆసుపత్రిలో చేరదీశారు. చికిత్స పొందుతూ ఆమె మరణించగా, ఆ వృద్ధురాలికి సంబంధించిన వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, MDR ఫౌండేషన్ ఆమెకు అంత్యక్రియలను బాధ్యతగా నిర్వహించింది.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం**



హైదరాబాద్, నవంబర్ 19: పార్టీ రహితంగా జరిగే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పరంగా రిజర్వేషన్లు ఎలా ఇస్తారో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బీసీ జేఏసీ కో ఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం బీసీలను మోసగించడమే అవుతుందని ఆయన ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వకుండా ఎన్నికలకు వెల్లడం బీసీలను అవమానించడమేనని ఆయన విమర్శించారు. సర్పంచి ఎన్నికలను జడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు నిర్వహించాలని, లేదా మార్చి వరకు వేచి చూడాలని, అప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఈ నెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## వీరభద్రస్వామికి లక్ష బిల్వార్చన



హైదరాబాద్, నవంబర్ 19: పవిత్ర కార్తిక మాసంను పురస్కరించుకొని భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కురవి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు కాసుల మల్లికార్జున్, కాసుల వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కాచిగూడలో వారు మాట్లాడుతూ రుద్ర, చండీ హెూమాలను భక్తుల సమక్షంలో వేద పండితులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ప్రతి రోజూ స్వామి వారికి సర్వాంగాభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## ఎస్టిపి పాయింట్ ను మార్చాలని ఉప్పల్ కార్పొరేటర్‌కు వినతి

**:- జేఏసీ గౌరవ అధ్యక్షుడు నోముల మైసయ్య**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ హిల్స్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమాధానం సొసైటీ, కుర్మానగర్ కాలనీల పక్కన నిర్మాణం చేపడుతున్న (ఎస్ టి పి) పాయింట్ ను వెంటనే తొలగించి వేరే ప్రాంతంలో నిర్మాణం చేపట్టాలని సంబంధిత ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డికి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డికి ఆయా కాలనీవాసులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాంతం మంతా నివాస యోగితా ప్రాంతమని,ఇక్కడ 4000 కుటుంబాలు నివసిస్తున్నారని, ఎస్ టి పి పాయింటును ఇక్కడ నిర్మాణం చేపడితే అనేక దుర్వాసన వచ్చి రోగాల బారిన పడతారని, ఈ ఎస్ టి పి పాయింట్ పీర్జాదిగూడ కు సంబంధించింది కాబట్టి పీర్జాదిగూడ ప్రాంతంలో ఇట్టి నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని, అవసరమైతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత ఆర్డీవో, ఎమ్మార్వో తో మాట్లాడి సర్వే చేయించి వేరే ప్రాంతంలోకి ఈ ఎస్ టి పి పాయింట్ ను మార్చేందుకు తాను కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు కాలనీల చెందిన సభ్యులు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులుగా ఏర్పడి ఈ వినతి పత్రము అందజేసినట్లు, జేఏసీ గౌరవ అధ్యక్షులు నోముల మైసయ్య, అధ్యక్షుడు బాజాఅబ్బయ్య,ఉపాధ్యక్షుడుఎం సుధాకర్, జనరల్ సెక్రెటరీ జనరల్ సెక్రెటరీ ఎం. రాజు శీలం నరసింహ, జాయింట్ సెక్రెటరీ ఎస్.కె హుస్సేన్, ట్రెజరర్ బెల్లంకొండ నరసింహా గౌడ్, సలహాదారులు సజ్జన సోమయ్య, కె రాజు చారి, హక్కు రవి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నాయి బ్రాహ్మణ కుల వృత్తులను కాపాడుదాం

కుత్బుల్లాపూర్ నవంబర్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్‌లైన్ రోడ్ వద్ద "చీప్ అండ్ బెస్ట్" పేరుతో కార్పొరేట్ హెయిర్ సెలున్లు స్థానిక నాయి బ్రాహ్మణుల సంప్రదాయ కులవృత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో, వారి జీవనోపాధి రక్షణ కోసం నాయి బ్రాహ్మణ సంఘం నిర్వహించిన ధర్నాలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేస్తూ, స్థానిక వృత్తిదారుల హక్కులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జి.ఓ జారీ చేయాలని మరియు కార్పొరేట్ చీప్ అండ్ బెస్ట్ సంస్థపై నిషేధం విధించాలని గట్టిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో సంఘ%శీ% అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు,బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సిద్దిరాములు,చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్,చైర్మన్ గడ్డం రవీందర్,హరికృష్ణ,ప్రసాద్,రవి,రేణ య్య,కే.పరమేష్, నదీమ్ రాయి,బండారి తిరుపతి దాసు,శ్రీనివాస్,బాచుపల్లి శ్రీనివాస్, బిక్షపతి, నాగరాజు, సతీష్, కాశిరం, బాలు,ఉమాశంకర్,తులసిరం,నాగరాజు,రవి,సూర్య చంద్రరావు, కుమార్,బాలాజీ,ఎస్.ఆర్.వెంకటేష్,ఏ.సాయి కుమార్,పి.సాయి కుమార్, యాకోబ్, మహేష్,పి.సాయి,ద్వారక పరమేష్, సి.ఎచ్.నందు, అరవింద్, సతీష్, ఎశ్వంత్,పాపయ్య,శ్రవణ్ బోస్,శ్రీకాంత్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 20 నవంబరు 2025

# డిసెంబర్ 1న పటాన్చెరులో వందేమాతరం 150 వసంతాల సంబురాలు

**30 వేల మంది విద్యార్థులతో ఒకే సారి.. ఒకే సమయాన సామూహిక వందేమాతరం గీతాలాపన**

**పూర్తిస్థాయిలో ఏర్పాట్లు..**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు : వందేమాతర గీతం రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు డిసెంబర్ 1న పటాన్చెరు పట్టణంలో 30 వేల మంది విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, కరస్పాండెంట్, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందేమాతరం గేయం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బంకిమ్ చంద్ర చట్టర్జీ రాసిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధుల నుంచి పాఠశాల విద్యార్థుల వరకు, తరతరాలను దేశ ప్రేమతో ప్రేరేపించిందని ఉద్ఘాటించారు. అదే విధంగా వందేమాతరం మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయమని అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలోని నోవాపాన్ పరిశ్రమ సమీపంలోని మైదానంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు,. సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాల, కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులు, అన్ని శాఖల ఉద్యోగులు, పుర ప్రముఖులు,. ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి,. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంపీటీవో యాదగిరి, మండల విద్యా శాఖ అధికారులు రాథోడ్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు



## బారతీయ మజ్దూర్ సంఘ్ డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనవిజయం

నాచారం (వాయిస్ టుడే): BMS కనివిని ఎరుగని రీతిలో ఘనవిజయం. సాదించింది. BMS కార్మికులకు చేసినటువంటి పనులను గుర్తించి 14 సంవత్సరాల తరువాత కూడ 4 అగ్రిమెంట్ల చేసిన కార్మికుల మధ్యలో ఎలాంటి వ్యతిరేకత లేకుండా (BRTU) పైన 11 ఓట్లు మెజారిటితో ఘన విజయం సాదించింది. కార్మికులకు మెరుగైన అగ్రిమెంట్స్, కార్మికుల సంక్షేమ ఫలితాలు, కార్మికుల హక్కులు కాపాడడం వలన కార్మికులు BMSకు తిరుగులేని పట్టం కట్టడం జరిగింది.రాబోవు కాలంలో కార్మికులకు మెరుగైన ఒప్పందం చేసి కార్మికుల పక్షాన ఎల్లవేళల ఉంటామని BMS తెలియచేసింది.ఈ సంబరాలలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ మరియు ఇతర బిజెపి నాయకులు.విజయం సాధించిన సభ్యులు యాదగిరి, సంపత్, జల్లా సతీష్, కదీర్, వెంకటయ్య, సాధయ్య , మహేష్ ఆగయ్య పున్నమి వెంకటేష్ దశరథ్, జహంగీర్ ప్రకాష్ %ఎ% విజయ్ కుమార్, శ్రీకాంత్, బిక్షపాతి బాలరాజ్ భాగ్య, ఎసమ్మ, అరుణ, భాగ్యమ్మ,అభిషేక్,అనురాధ,రమ, స్వరూప, నాగమణి,ఆండాల్,%చీ%.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.







## ఎబివిపి ఓయూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ రాణి లక్ష్మీబాయి 197వ జయంతి

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో, ఇంజినీరింగ్ కళాశాలలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి జయంతి సందర్భంగా స్త్రీశక్తి దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ ఝాన్సీ రాణి లక్ష్మీబాయి పేరు వినగానే భుజంపై బిడ్డను ధరించి, చేతిలో కత్తితో గుర్రంపై సవారీ చేస్తూ యుద్ధ భూమిలో శత్రువులను చెండాడుతున్న వీరనారి నే గుర్తుకు వస్తుంది. ఆంగ్లేయుల దోపిడీలు, దౌర్జన్యాలకు చరమగీతం పాడిన మహావీరురాలు లక్ష్మీబాయి. కేవలం 17 ఏళ్లకే వివాహం, నాలుగు నెలల్లో బిడ్డ మరణం, కొద్ది రోజుల్లో భర్తను కోల్పోయినా, ఆమె వెనుకడుగు వేయలేదు. ఈ పరిస్థితిని ఉపయోగించుకొని ఆంగ్లేయులు ఝాన్సీ రాజ్యాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించినా, వందలాదిమంది సైనికులు వచ్చినా, రాణి లక్ష్మీబాయి ధైర్యంగా ఎదురొడ్డి పోరాడింది.తన భర్త చెప్పిన 'నేను నిన్ను ప్రేమించడానికి ముందు నా దేశ ప్రజలను ప్రేమించాను' అన్న మాటలను హృదయంలో నిలుపుకొని దేశ ధర్మం కోసం యుద్ధభూమిలో నిలబడింది. ఒక స్త్రీ అయినప్పటికీ ఎక్కడా భయపడకుండా, వెనుకడుగు వేయకుండా, వెన్ను చూపకుండా, యుద్ధరంగంలో ఆంగ్లేయులకు ఎదురొడ్డి చివరి శ్వాస వరకు యుద్ధభూమిలో నిలబడి వీరమరణం పొందింది. అందుకే విద్యార్థి మిత్రులారా.. నారి శక్తికి ప్రతిరూపమైన ఝాన్సీ రాణి లక్ష్మీబాయిని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి. అమ్మాయిలు ఇలాంటి వీరనారులను తమ ముందున్న మార్గదర్శకులుగా చేసుకొని, ఎక్కడా వెనుకడుగు లేకుండా, ఎవరికీ భయపడకుండా, దేశం గర్వపడేలా ముందుకు సాగాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ అలివేలు రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేఖర్, మోక్షిత్,భార్గవ్, అజయ్,అకిరానంద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మాణిక్యేశ్వరి నగర్‌లో ఘనంగా ఇంద్ర గాంధీ జయంతి ఉత్సవాలు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత భారత దేశం మాజీ ప్రధాని ఇంద్ర గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదం సంతోష్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. అనంతరం ఆదం సంతోష్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు సందర్భంగా బీదవారికి చీరల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.. కాంగ్రెస్ పార్టీ అయామ్ లోనే బీదవారికి న్యాయం జరుగుతుందని వారికి ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట ఇస్తుందని ఆదం సంతోష్ ధీమా వ్యక్తం చేశారు. బ్రహ్మాజీ,అనిల్ కుమార్, కే నరసింహ, జీ వెంకటేష్,వరికుప్పల రవి,వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్ చౌరస్తాలోని ప్రజాకవి ఆంధ్ర శ్రీ దశదినకర్మ

నాచారం (వాయిస్ టుడే)లాలాపేట్ చౌరస్తాలోని ప్రజాకవి ఆంధ్ర శ్రీ దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఫటేనగర్ లోని డిజిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన అందెశ్రీ సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ పాను తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్నా అనిరుద్, మాజీ సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఈ రవి మరియు వినోభా నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు బోట్ల నరేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మౌలాలి ఫైర్ స్టేషన్ ఆఫీసర్**

నాచారం (వాయిస్ టుడే): మౌలాలి ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం తార్నాకలోని పల్లవీ కిడ్జ్ స్కూల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫైర్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడారు. అగ్నిప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వెంటనే 101 నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అన్ని స్కూల్స్, కాలేజీ, అపార్టుమెంట్లలో తప్పకుండా ఫైర్ సేఫ్టీ సిస్టమ్ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రధానంగా ఇంట్లో వంట చేసేటప్పుడు సంభవించే అగ్ని ప్రమాదాన్ని ఏవిధంగా అదుపు చేయాలో చూపించారు. దీంతో పాటుగా పాత కాలం నాటి విద్యుత్ వైర్లతో సంభవించే అగ్రి ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరించారు. ఈ కార్యక్రమంలో మల్క కొమురయ్య పల్లవీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూటషన్స్ తార్నాక బ్రాంచ్ హెడ్ పరోమితరాయ్ చౌదరీ, డైరెక్టర్ ఎ. సుశీల్ కుమార్ తదితరులున్నారు.




## గాజులరామారం పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవం విజయవంతం

**పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ**

కుత్బుల్లాపూర్ నవంబర్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవం నకు సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజ నాలను ఆశించి వన భోజనాలు జరుపు కునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపు కునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసు దైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్యసాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంభందాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి సత్యనారాయణ అన్నారు. వన భోజనాలనునిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులరాలు గుంటుక రూప, పద్మశాలి సంఘం మహిళా పట్టణ అధ్యక్షురాలు పరంధ్ల శారదా, పద్మశాలి సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షులు గుండేటి శ్రీధర్, గాజులరామారం పద్మశాలి సంఘం నాయకులు సాయినాథ్ నేత, కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, సినీయర్ జర్నలిస్ట్ లు ఈనాడు శ్రీనివాస్, టి రమేష్, బూరెలా ముకేశ్, దూలప్ప, శ్రీదేవి నాగభూషణం, పాండు, జి రాజశేఖర్,టాక్స్ శ్రీనివాస్, గోసిక్ శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విజయవంతంగా 20వ జాతీయ కరాటే పోటీలు




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి..): బాలల దినోత్సవం సందర్భంగా జీవిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 16న హైద్రాబాద్ ఎల్.బి.ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 20వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ – 2025 అతి భారీ విజయంతో ముగిసింది. దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాల నుండి 850 మంది కరాటే విద్యార్థులు,కోచ్‌లు,అథ్లెట్లు పాల్గొని పోటీలను అద్యంతం ఉత్కంఠభరితంగా మార్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా అధ్యక్షతగా డా. సౌమ్యా మిశ్రా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా మాట్లాడుతూ.. “ఇలాంటి జాతీయ స్థాయి కరాటే పోటీలు కేవలం క్రీడాకారుల ప్రతిభను మాత్రమే కాకుండా బాలికలు,మహిళల్లో ఆత్మవిశ్వాసం,ధైర్యం,స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించటంలో అపూర్వమైన పాత్ర పోషిస్తాయి అన్నారు.ఈరోజు సమాజంలో మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారు. వారికి శారీరక శక్తి మాత్రమే కాదు, మానసిక బలం కూడా సమానంగా అవసరం.స్వీయ రక్షణ ఒక నైపుణ్యం మాత్రమే కాదుఅది ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తన జీవితంలో కలిగి ఉండాల్సిన హక్కు కవచం. జీవిఆర్ కరాటే అకాడమీ ఇలాంటి శక్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు.అమ్మాయిలు ధైర్యంగా ముందుకు రావాలి అని పేర్కొన్నారు.

ప్రత్యేక అతిథులుగా హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రమణ్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, లయన్స్ క్లబ్ 320%ఙ% ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.విజయలక్ష్మి, డిలైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.అకాడమీ డైరెక్టర్ డా.జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సెన్సైలకు ఉచిత యాక్సిడెంట్ %ం% మెడికల్ పాలసీ బ్లేజర్లు, పాల్గొనేవారికి ఆకర్షణీయమైన టీ–షర్టులు,పారా కరాటే ఆటగాళ్లకు ఉచిత ప్రవేశం, మెడికల్ క్యాంప్ వంటి ప్రత్యేక సదుపాయాలు అందించామని తెలిపారు.అండర్ 10 వయస్సు నుండి సీనియర్ సిటిజన్ వరకు అమ్మాయిలు అబ్బాయిలు.కేటగిరీల్లో కాటా, కుమితి పోటీలు అత్యంత ప్రతిభాపూర్వకంగా జరిగాయి.

కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థుల అద్భుత మల్కామ్ ప్రదర్శన మార్చ్ పాస్ట్ నిర్వహించారు. అనంతరం ఆకర్షణీయమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి.అమ్మాయిల విభాగంలో వైష్ణవి అద్భుత ప్రతిభతో 'విజేత'గా నిలిచి ప్రేక్షకులను ఆకట్టుకోగా, బాయ్స్ విభాగంలో విశాల్ అత్యుత్తమ నైపుణ్యంతో 'విజేత'గా నిలిచి అందరి ప్రశంసలు పొందాడు.వెటరన్ కేటగిరీలో కూడా పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 40 ఏళ్ల విభాగంలో గజల్ పాషా విజేతగా నిలిచాడు.50 ఏళ్ల విభాగంలో లక్ష్మణ్ రావు అసాధారణ ప్రదర్శన చేసి మొదటి స్థానాన్ని సాధించారు. వెటరన్ వెపన్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా లక్ష్మణ్ రావునే విజేతగా నిలిచి తన అనుభవం, నైపుణ్యాన్ని మరొకసారి రుజువు చేశారు. హాజరైన అతిథులు, తల్లిదండ్రులు, కోచ్‌లు జీవిఆర్ కరాటే అకాడమీ నిర్వహణను అభినందించారు.యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసం,శారీరక దృఢత్వం,స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు మరింతగా జరగాలని కోరారు.

# మా జర్నలిస్టుల ప్రాణాలు పోతున్నాయి.. కాపాడండి

## మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌లకు విన్నపించిన రంగారెడ్డి జర్నలిస్టులు



శేరిలింగంపల్లి, నవంబర్ 19 (వాయిస్ టుడే): రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు మరియు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలనీ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా ల నెత్రుత్వంలో బుధవారం మణికొండ లో మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు విన్నపించారు.రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో సంవత్సరాలుగా అంకిత భావంతో పని చేస్తున్న జర్నలిస్టులు సామాజిక సమస్యలు, ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు వంటి అంశాలను ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు చేరవేస్తున్నారు. ప్రజలతో ప్రభుత్వం మధ్య వారధి పాత్రను భాద్యతగా నిర్వహిస్తున్నారు. అయితే, జిల్లా అంతట పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు హెల్త్ కార్డులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు (Accreditation Cards) నూతనంగా రాకపోవటంతో మరియు ఇళ్ల స్థలాలు/హౌసింగ్ ప్లాట్లు వంటి మౌలిక ప్రయోజనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వివరించారు.జిల్లాలో ఇప్పటికే పలువురు జర్నలిస్ట్ లు సరైన వైద్య సదుపాయాలు అందకా ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్త్ కార్డులతో పాటు, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత వహిస్తున్న జర్నలిస్టులు కూడా సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు మరియు స్థిరమైన నివాసం వంటి మౌలిక సదుపాయాలు పొందాల్సిన అవసరం చాలాకాలంగా ఉందని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారి%శీ%చాలని కోరారు.హెల్త్ కార్డ్ పని చేయక పోవడం వలన రిపోర్టర్స్ ఇబ్బంది పడుతున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ వి 6 రిపోర్టర్ నర్సింగ్ రావు గుండె పోటుకు గురై స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,తక్షణం ఆదుకోవాలని కోరారు.అదేవిదంగా ఉద్యోగుల మాదిరిగా అందరికీ హెల్త్ కార్డ్ అమలు అయ్యేలా చూడాలని విన్నపించారు.ఇటీవలే షాబాద్ మండలానికి చెందిన రిపోర్టర్ రాములు గుండె పోటుతో మృతి చెందారు.వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.మంత్రిని కలిసిన వారిలో జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యులు భీమయ్య, సీనియర్ నేతలు సూర్యనారాయణ, రాజేందర్ రెడ్డి, రాజు, విష్ణు ల, రాము, శేఖర్ రెడ్డి,నరేందర్,బాలు, లక్ష్మినారాయణ,ఎం విజయ్, తదితరులు ఉన్నారు.



## ఏసీబీ దాడుల జరుగుతాయన్న భయం.. భయం

### ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు సమీపంలో డాక్యుమెంట్ రైటర్లు మూసిన ఆఫీసులు.. వెలవెలబోతున్న ఉప్పల్ సబ్ రిజిస్టార్ ఆఫీస్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రంలోని ఆయా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి నిరోధక బ్యూరో వరుస దాడులను కొనసాగిస్తుండటంతో, నగరంలోని ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిబ్బంది, సబ్ రిజిస్టార్లు, స్టాంపు వెండర్లు అలర్ట్ కావడంతో ఉప్పల్ రిజిస్టర్ కార్యాలయం వెలవెలబోతున్నది. రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో ఉన్న ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతికి ఆస్కారం ఉందని ఏసిబీ దాడులు ఎప్పుడు జరుగుతాయోనని స్టాంపు వెండర్ లైన బ్రోకర్లు తమ తమ ఆఫీసులను మూసి వేసుకొని ఆ ప్రాంతాలలో కనిపించకపోవడం శోచనీయం.ఈ పుకార్ల నేపథ్యంలో, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు గత సోమవారం నుండి నేటి వరకు తమ ఆఫీసులను మూసివేయించారు. సబ్ రిజిస్టర్ ఆఫీసు కిందనే ఉన్న డాక్యుమెంట్ రైటర్ "తానే సబ్ రిజిస్టర్ గా" కొనసాగుతూ 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకుని 10 కంప్యూటర్లతో వ్యవహారం చేస్తూ తిమ్మిని బమ్మిని చేస్తూ.. బమ్మిని తిమ్మిని చేస్తూ.. అవినీతి దందాలు జోరుగా చేస్తున్నట్లుగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో వివిధ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణాల్లో జరిగిన దాడులలో, ఏసీబీ డాక్యుమెంట్ రైటర్ల నుండి నగదు కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్న విషయం విధితమే. బ్రోకర్ దందాలు చేసే డాక్యుమెంట్ రైటర్లు కొంతమంది ముదుర్లు తమ ఆఫీసులు తెరుచుకుని ఏమి తెలియనట్లుగా నటించడం.. సంబంధిత ఇరువురి సబ్ రిజిస్టర్లకు కూడా ఏలాంటి సంబంధం లేనట్టుగా ఆ అధికారులు నటించడం.. ఇక్కడ పరిపాటిగా మారింది. ఈ ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దంచుకు తినడం.. దోచుకు తినడమే.. ఇక్కడ ఉన్న..మహిళ సబ్ రిజిస్టార్ ల పనితీరు.. వారికి సహకరించే డాక్యుమెంటర్ రైటర్లు సైతం నీకు 10 నాకు 20 అన్నచందంగా వ్యవహరించడం.. నిబంధనలకు విరుద్ధంగా..కానీ పనులు కూడా.. అమ్యామ్యాల ఆశలు చూయించడం.. జోరుగా ఈ కార్యాలయంలో దందాలు నడవడంతో.. ఈ కార్యాలయం పై ఏసీబీ అధికారులు కన్ను వెయ్యడంతో ఇక్కడ సంబంధిత అధికారులు.. ఆఫీస్ సిబ్బంది డాక్యుమెంటరీ ముందస్తుగానే.. హుషారు పడ్డట్టు వినికిడి. ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో సాధారణ పనులు యథావిధిగా కొనసాగుతున్నప్పటికిని, గత వారం రోజులుగా ఎలాంటి దందాలు, లావాదేవీలు జరగకపోవడంతో అధికారులు.. డాక్యుమెంట్ రైటర్లు.. చిన్నబోయి కూసున్నట్లు తెలుస్తుంది. ఏదో ఒక రోజు" కోయిల కూయక మానదు.. వేటగాడివలలో చిక్కక మానదు.." ఇది జగమెరిగిన సత్యం...తస్మాస్ అధికారులారా.. డాక్యుమెంట్ రైటర్లారా.. కొద్దిగా నైనా నీతి..నిజాయితీతో వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

## స్వర్గీయ ఉక్కు మహిళ దేశ తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

### పూల మాలలు వేసి నివాళులర్పించిన బండి రమేష్



కూకట్‌పల్లి, నవంబర్ 19(వాయిస్ టుడే) టి పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ భారతదేశ ప్రథమ మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళ, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు బాలానగర్ డివిజన్ లో శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై పూల మాల చేసి ఘన నివాళి అర్పించారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ మాట్లాడుతు ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 సంవత్సరం భారతదేశంలోని అలహాబాద్ లో జన్మించారు. చిన్నతనంలోనే తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ సహకారం తో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేశారు. ఈ మేరకు ఆమె బలమైన మరియు దృఢ సంకల్పం కలిగిన నాయకురాలని, జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె న్యాయకత్వంలో దేశ ప్రధాన మంత్రి పదవి లో ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం మరియు బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఆమె పోషించిన పాత్ర వంటి ముఖ్యమైన సంఘటనలు, 1984 అక్టోబర్ 31 న ఆమె హత్యకు గురయ్యే వరకు దేశ చరిత్ర అత్యంత ప్రభావ వంతమైన నాయకులలో ఒకరిగా భారతదేశ భవిష్యత్తు ను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. దేశ ప్రజల మనసులో ఇప్పటికి ఎప్పటికి శాశ్వతంగ నిలిచి పోయారని బండి రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, తూము ఎల్లారావు, ఎల్లేష్ యాదవ్, సంధ్య, పులి శివ, శివ చౌదరి, సప్పిడి భాస్కర్, కృష్ణ రాజపుత్, సునీల్ యాదవ్, మధు సుధన్, నర్సింహా యాదవ్, ఎండీ చున్ను పాషా, మల్లేష్ యాదవ్, తూము కొండల్, జోజమ్మ, బండి సుధ, రజిత, మాధురి, కర్రేమ్మ, మస్తాన్, మైసయ్య యాదవ్, ఎండీ నయీమ్, తూము సచిన్, తోట రాజు,హరీష్ రాయపాటి, సప్పిడి వినీత్, హరి ప్రసాద్, భరత్, శివ గౌడ్, మోహన్ రావు,తదితరులు నాయకులు, పాల్గొన్నారు

# ఉప్పల్లో ఘనంగా ఇందిరగాంధీ జయంతి వేడుకలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఎం డి తోఫిక్,కంది ఆగి రెడ్డి,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బిక్కుమాల అంజయ్య గుప్తా,తెల్కల మోహన్ రెడ్డి,కృష్ణ రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,లింగంపల్లి రామకృష్ణ ,లూకాస్ ,,జలీల్ పాషా,చిల్కానగర్ ,ఉప్పల్ ,రామంతాపూర్ హబ్సిగూడ ,నాచారం డివిజన్ అధ్యక్షులు మొల్కపల్లి రాజేష్ ముదిరాజ్ , ఎండి రిఫిక్,బాకారం లక్ష్మణ్,శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ కుమార్ జలీల్ పాష,గణేష్ నాయక్,మరియు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి ,కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఖాజా భాయ్ ప్యాట మురళి ముదిరాజ్,బొట్టు రాజేష్,పాశికంటి నాగరాజు,బొక్క సురేష్ ,సుంకు శేఖర్ రెడ్డి,సంధ్య రాణి,మంచాల రఘు,అలుగుల అనీల్ కుమార్,జనగాం రామకృష్ణ,వెంకటేష్ సేటు,జిత్తు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,పకీర్, బోడిగే మల్లేష్,అన్వార్ పాషా,అఫ్జాల్ భాయ్, అఫ్రోజ్,రాజన్న,రాజి రెడ్డి, నాగేశ్వర్ రావు, సుధాకర్,ముత్యాల బాబు,మిట్టు,నాగమల్లయ్య, కాశీం,అంబికా,సంధ్యా రాణి,గాయత్రి, శోభ,సత్తన్న,భాస్కర్,షాగా శ్రీధర్,కాశమల్ల శంకర్, అశోక్, చింటూ. ప్రశాంత్ రెడ్డి,వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర ప్రసాద్ ,అజీజుద్దీన్ ,సాయికుమార్ ,బాబురావు సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్ ,అస్లం, తూర్పాటి జంగయ్య జగదీష్ శ్రవణ్ కుమార్ టైల శ్రీను బాలాజీ రాము గౌడ్ పల్లె రమేష్ రామ గౌడ్ శేఖర్ పిట్టల సాయిలు అమరేశ్వరి గీత విజయ శోభ బండారి జజ్యోతి గారు,సాయిలు, రాముగౌడ్,సురేందర్,శేఖర్,తుంగ తిరుపతి, సంతోష్ రెడ్డి, క్రాంతి కిషోర్ రావేందర్ రెడ్డి, ఖాయం భాయ్, మహేష్ యాదవ్,రాఘవేంద్ర ప్రసాద్,ఎం డి జావీద్, సాయి,లక్ష్మి నారాయణ, వి. మహేష్ యాదవ్, క్రాంతి, చందు నాయక్,షరఫుద్దీన్ మోహమ్మద్, ఆజీమ్, మోహమ్మద్ యూసుఫ్,నర్సింగ్ రావు,,చలక నరేష్, మధు సూదన్ చారి,బాలరాజు,వెంకట్ రెడ్డి,అనిత,సోమ్ బాలమణి, రేణుక, సుశీలమ్మ, అశ్విని, నాని చిన్ని, భారత్అమ్మ, లీలావతిడివిజన్ యూత్, కాంగ్రెస్ ,ఎన్ఎస్ యుఐ, మహిళా కాంగ్రెస్, ఎస్ .సి . సెల్ ,బి.సి. సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం 6వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమం మరియు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి, ఇందిరా గాంధీ గారి చిత్రపటాలకు పూలమాల అలంకరణ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి,డి పి ఆర్ ఓ అరుంధతి,జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి,జిల్లా గ్రంథాలయ కార్యదర్శి యం.సుధీర్,మహిళా కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు స్వాతి,మహిళా కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షులు కవిత, కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల హాజరైనారు. వీరు తమ తమ సందేశాలలో ఇందిరాగాంధీ ని స్మరించుకుంటూ మహిళా శక్తి గురించి తమ సందేశాన్ని వినిపించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు, మహిళ రీడర్స్ కు, మహిళ పాఠశాలల ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీ నిర్వహించనైనది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు పాల్గొన్నారు.



## సాయిబాబా ఆలయంలో పూజలు చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, నవంబర్ 19(వాయిస్ టుడే): కార్తీకమాసం చివరి రోజును పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని బాబా నీ దర్శించుకున్నారు. అనంతరం స్థానికవాసులతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక హారతి ఇచ్చి, ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర నెలలో చేసే పూజలు ప్రతి ఇంటికి శాంతి, అభివృద్ధి, సౌభాగ్యాలను తీసుకువస్తాయని పేర్కొన్నారు. కార్పొరేటర్ సొంత ఖర్చులతో నిర్మిస్తున్న దేవాలయాన్ని.. అభివృద్ధి సంబంధిత అంశాలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ మిగిలిన అభివృద్ధి పనులపై ఆలయాన్ని సందర్శించానని తెలిపారు. వీటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా మిగిలిన పనులను ప్రారంభిస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, హరీ, ప్రవీణ్, వెంకటేష్, నాగరాజు, రమా, నాగేందర్, ఎల్లేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుధారాణి, కుమారి, రోజరాణి, దేవి, రాంబాబు, మోహన్ రావు, భద్ర స్థానికవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ బి కాలనీలో జిహెచ్ఎంసి ఫాగింగ్ పనులు



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):లాలాపేటలోని ఇందిరా నగర్ బి కాలనీలో జిహెచ్ఎంసి ఫాగింగ్ పనులు పూర్తయ్యాయి. జిహెచ్ఎంసికి ధన్యవాదాలు. పంపినవారు: నేతికర్ మహేష్ భాయ్ ఖాతిక్ అధ్యక్షురాలు ఇందిరా నగర్ బి కాలనీ, ప్రజా శ్రేయోభిలాషి ప్రజల మనిషి, తార్నాక డివిజన్

## అభినవ దానకర్ణుడు, సీల్వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు జన్మదినోత్సవం



సందర్భంగా, ఆయన విలువైన పాలసీదారుడు కౌటికె విఠల్ ప్రత్యేకంగా 600 మంది నిర్భాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, దీవెనలను సుబ్బారావు అంకితం చేస్తూ జన్మదినాన్ని అర్థవంతంగా జరుపుకున్నారు. ఈ సేవా కార్యక్రమం చౌటుప్పల్ సమీపంలోని పుణ్యలింగేశ్వర స్వామి దేవాలయం పక్కన ఉన్న అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జీవిత బీమా సంస్థ చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ హాజరై, రిబ్బన్ కటింగ్ చేసి అన్నప్రసాదం ప్రారంభించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 20 నవంబరు 2025

# రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్

## నవంబర్ 22 నుండి 29 వరకు ఉచిత ప్రవేశం

సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): మన జాతీయ వైభవం, సంప్రదాయాలు, కళలు, సాంస్కృతిక ఏకత్వాన్ని ప్రతిబింబించేందుకు రాష్ట్రపతి నిలయం మరోసారి వేదిక కానుంది. అందుకు గాను ఈనెల 22 నుంచి 30 వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 9 రోజుల భారతీయ కళా మహోత్సవ్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రపతి నిలయంలో పీఆర్ఓ కుమార్ సమరేష్, రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజనీప్రియ లు మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాష్ట్రపతి నిలయం లో రెండో సారి నిర్వహిస్తున్న భారతీయ కళామహోత్సవ్ ఉత్సవాలను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21న బొల్లారం లోని రాష్ట్ర పతి నిలయంలో ప్రారంభించనున్నారని రాష్ట్రపతి భవన్ డైరెక్టర్ స్వాతి షాహి పేర్కొన్నారు. మన దేశ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ మహోత్సవ్ రూపొందించామన్నారు. సాంస్కృతిక, పర్యాటక, జౌళి. మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ కళా మహోత్సవ్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గుజరాత్, గోవా, మహారాష్ట్ర, రాజస్థాన్, దాద్రా నగర్, హవేలి, దమన్-డియ్యూ రాష్ట్రాలు, కేం ద్రపాలిత ప్రాంతాల ప్రత్యేక కళాకారులు ప్రధాన ఆకర్షణంగా నిలువనున్నాయన్నారు. ఈ సందర్భంగా కళామహోత్సవ్ పోస్టర్ ను విడుదల చేశారు. సమావేశంలో రీజినల్ డైరెక్టర్ (హ్యాండ్లూమ్) అరుణ్ కుమార్, రీజినల్ డైరెక్టర్ హ్యాండిక్రాఫ్ట్స్ లక్ష్మణరావు, సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ డైరెక్టర్ ఆస్తా కర్టేకర్, లక్ష్మీకాంత్ మండల్ తదితరులు పాల్గొన్నారు.



### 9 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు...

ఉత్సవాల్లో భాగంగా దక్షిణ మధ్య ప్రాంత సాంస్కృతిక కేంద్రం నాగ్పూర్ ఆధ్వర్యంలో రూపొందించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయనీ, రాజాస్థాన్ నుంచి పదారో మారో దేశ్ అనే ప్రదర్శన, గోవా కళాకారుల నృత్యప్రదర్శన, గుజరాత్ నుంచి గర్భా నృత్యం, సిద్ధి ధమాల్ నృత్యం, తల్వార్ రాస్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయన్నారు. చాద్రానగర్ హవేలి, దమన్-ప్రియా కళాకారుల తర్పా నృత్యం, భోవాడా నృత్వంను ప్రదర్శించ నున్నారు. మ హా రాష్ట్ర నుంచి ధోల్-తాషా, సాంబళ్ లేజిం, సోంగి వంటి ప్రదర్శనలు నిర్వహిస్తారు. 9 రోజుల పాటు నిర్వహించే మహోత్సవం లో హస్త కళలు, జానపద- శాస్త్రీయ, సంగీత, నృత్యాలు, పర్యాటక శాఖ ప్రదర్శనలు పశ్చిమ భారతీయ వంటకాల రుచులు వంటి అనేక కార్యక్రమాలు సందర్శకులకు సమగ్ర సాంస్కృతిక అనుభూతిని అందించనున్నాయి.




### ఉచిత ప్రవేశం...

ఈ ఉత్సవాలకు హాజరయ్యే వారికి ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నానన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందనీ, సందర్శనకు రావాలనుకునే వారు ముందుగా రాష్ట్రపతి నిలయం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునీ, అలాగే రాష్ట్రపతి నిలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కియోస్క ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. నగరంలో పాఠశాలలు, కళాశాలలు తమ పిల్లలను ఈ సందర్శనకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఒడిశా వ్యవహారాల, ఏఐసీసీ కార్యదర్శిగా జెట్టి కుసుమ్ కుమార్

### శాలువాతో సత్కరించి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుభాకాంక్షలు



కూకట్ పల్లిబీ నవంబర్ 19(వాయిస్ టుడే): ఒడిశా వ్యవహారాల, ఏఐసీసీ కార్యదర్శిగా జెట్టి కుసుమ్ కుమార్ నియమితులైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శు భాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ కార్యదర్శిగా మరియు ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన జెట్టి కుసుమ్ కుమార్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీ నిరంతర సేవ, క్రమశిక్షణ, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతతో ప్రతిష్టాత్మక పదవిని అందుకోడానికి కారణమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకాలో డిప్యూటీ మేయర్ బస్తీ బాట పాదయాత్ర

### రోడ్డు సమస్యలపై లోతైన సమీక్ష మరమ్మతులకు ఆదేశాలు



సికింద్రాబాద్, నవంబరు 19 (వాయిస్ టుడే ప్రతినిధి): నగరంలోని తార్నాక పరిసరాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించేందుకు బస్తీ బాట పాదయాత్రను గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, జీ హెచ్ ఎం సీ అధికారుల వల్ల రహదారుల స్థితి, డ్రైనేజీ లైన్లు, గుంతలు, నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించే స్థానాలను పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలు, తక్షణ చర్యలు అవసరమైన పాయింట్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీమేయర్మాట్లాడుతూ ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు ఇకపై వాయిదా పడకుండా తక్షణమే పరిష్కారం చూపిస్తామన్నారు. అధికారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు .ప్రజలు సంతృప్తి చెందే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందిని స్పష్టం చేశారు. అదనంగా, డ్రైనేజీలో సిల్ట్ తొలగింపు, స్ట్రీట్ లైట్ల లోపా లు, మురుగు నీటి సమస్యలు, ఫుట్‌పాత్ దెబ్బతినడం వంటి అంశాలను అధికారులు నమోదు చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ మేయర్ సూచించారు. ప్రజలు ఇచ్చిన సూచనలను భవిష్య త్‌లో అభివృద్ధి ప్రణాళికలో భాగం చేస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు.

## నాటక పోటీల్లో ప్రమోద్ రిత్వికకు బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ అవార్డు



సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన నాటక పోటీలు (క్షేత్రీయ్ హిందీ నాటక్ ప్రతియోగితా) లో ప్రమోద్ రిత్విక బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ అవార్డు సాధించింది. ఈ పోటీలను సికింద్రాబాద్లోని రైల్వే నిలయం ఆడిటోరియంలో రెండు రోజులపాటు నిర్వహించారు. సీతాఫల్మండి డివిజన్ కు చెందిన రిత్విక ప్రస్తుతం వైదిక విద్యాలయ లో నాలుగో తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా ఆమెను రైల్వే అధికారులు, పాఠశాల అధ్యాపకులు అభినందించారు.




## సిటీ కళాశాలలో స్త్రీ శక్తి దివాస్ వేడుకలు

సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏబీవీపీ సిటీ కళాశాల శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి స్త్రీ శక్తి దివాస్ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎబివిపి అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ 23ఏండ్ల చిరు ప్రాయంలోనే తన బుద్ధి కుశలత, కార్య కౌశలం, నిరుపమాన శౌర్య పరాక్రమాలతో వీర నారీమణిగా చరిత్ర పుటలలో స్థానం సంపాదించుకున్న వీర వనిత ఝాన్సీ లక్ష్మి బాయి అని అన్నారు. నేడు ఆమె చరిత్ర ఎందరికో స్ఫూర్తిదాయకం అని ఈ కాలంలో ప్రతి ఒక్క స్త్రీ ఝాన్సీ లక్ష్మీబాయి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శంకర్ , శిరీష , రామ్ కుమార్, కళాశాల సెక్రటరీ శివమణి, విద్యార్థి నాయకులు అంజి, సాగర్, రాహుల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## పేదల వైద్య సేవలకు ప్రాముఖ్యత

### స్వచ్ఛంధ సంస్థలకు ప్రోత్సాహం...

### మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్...

సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): నిరుపేదల వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం సితాఫలమండీ లోని వాసవి దయగ్నస్టిక్ సెంటర్ లో బాలానగర్ లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. అదే విధంగా ఈ కేంద్రంలో కొత్తగా నెలకొల్పిన ఎక్రే, ఈ.సీ.జీ. పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైద్య, విద్యా సదుపాయాలకు తాము ప్రాధాన్యతను ఇస్తూ కొత్తగా మూడు ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఉచిత సేవలు అందించే సంస్థలను తమ వంతు ప్రోత్సహిస్తామని పద్మారావు గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు నవీన్ కుమార్, ధన శేఖర్, శ్యామల్ రావు, గుండి శ్రీనివాస్, సుభోద్ గుప్తా, మహంకాళి ఉమా మహేశ్వర్, నేతలు పుప్పల్ల విరేశం గుప్తా, సీ.ఎస్. నరసింహ రావు, రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

### సెట్విన్ భవన నిర్మాణ తనిఖీ..

అనంతరం సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సితాఫలమండీ లో నిర్మిస్తున్న సెట్విన్ నూతన భవన సముదాయం నిర్మాణం పనులను తనిఖీ చేశారు. పెద్ద సంఖ్యలో నగరానికి చెందిన యువతీయువకులు ఉపాధి తప్పనిసరిగా పొందగల శిక్షణకు ఉపకరించేలా కొత్త సెట్విన్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. వారి అవసరాలకు అనుగుణంగా భవనాలను, సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. రానున్న మూడు నెలల వ్యవధిలో నే కొత్త కేంద్రం కార్యకలాపాలు సిద్ధమవుతాయని అధికారులు తెలిపారు.

## విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ సమాజ పురోగతిలో భాగస్వాములమవుతాం

### ఓయ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ సమాజ పురోగతిలో భాగస్వాములమవుతామని ఓయ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం స్పష్టంచేశారు. ఈ మేరకు బుధవారం ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఓయూ తార్నాక ప్రింట్ మీడియా విలేకరులు సమావేశమై నూతనంగా ఉస్మానియా యూనివర్సిటీ తార్నాక ప్రెస్ క్లబ్ ను ప్రింట్ మీడియా ప్రతినిధులు ఏర్పరచుకుని కమిటీకి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ గౌరవాధ్యక్షుడిగా కంచుకట్ల నందీశ్వర్ (వార్త), అధ్యక్షుడిగా రేగుంట వెంకటేశ్ (తెలుగు ప్రభ), ప్రధాన కార్యదర్శిగా అజయ్ కుమార్ సేగూరి (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా వంగ సతీష్ రెడ్డి (దిశ), కె. సుధాకర్ (సాక్షి), కార్యనిర్వాహక కార్యదర్శిగా తులసీరామ్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా మాధవేని శ్రీనివాస్ (వాయిస్ టుడే), సలహాదారుగా ముదుసు కృష్ణమూర్తి (ఈనాడు), సభ్యులుగా రాజశేఖర్ (మన తెలంగాణ), తలారి శ్రీనివాస్ (నవ తెలంగాణ), ఎన్. వెంకటరమణ, క్రాంతి (ఆంధ్రప్రభ), శ్రవణ్ (ఆదాబ్ హైదరాబాద్), నరేష్ రెడ్డి (ఈనాడు)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతామనీ చెప్పారు.

## ఈనెల 22 న ఓయూలో జాబ్ మేళ....

సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఏరినా ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మిత్రా ఏరినా ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని ,(టెక్నీషియన్ %a% సర్వీస్ అడ్వైజర్ )25 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ.15,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ టెక్నీషియన్ %a% సర్వీస్ అడ్వైజర్స్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు హెచ్ఆర్ (7799884996, 7799464344) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా ఈనెల 22న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.



## బీసీ రిజర్వేషన్ విషయంలో మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య....

సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు 42 శాతం నుంచి 22% అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్లో నిర్ణయించడం పచ్చి దగా అని, ఇది బీసీలను మోసం చేయడమేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య విమర్శించారు. ఈ మేరకు సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు.గ్రామపంచాయతీ ఎన్నికలకు పార్టీ ప్రాతిపదిక పార్టీ ఎన్నికల గుర్తు ఉండదు, పార్టీ ప్రాతిపదికన 42 శాతం అని ఎలా అంటారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. బీహార్ ఎన్నికల వరకు ఆగి ఎన్నికల ఫలితాలు రాగానే అసలు నిజం రూపం బయటపడింది అన్నారు. గ్రామపంచాయతీ రిజర్వేషన్లు 22 శాతం తగ్గించి ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఏమొచ్చిందని, కేసు కోర్టు విచారణలో ఉండగా తీర్పు రాకముందే ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణలో ఎన్నికలు ఆలస్యం ఒక సంవత్సరం మాత్రమేనని, కానీ పక్క రాష్ట్ర అయినా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్ లలో నాలుగు సంవత్సరాల నుంచి ఎన్నికలు జరగక పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రధానమంత్రిని కలవడానికి అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదు, ఇదేనా బీసీలు పట్ల మీకున్న చిత్తశుద్ధి అని అన్నారు. ఇండియా కూటమి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి లోక్సభలో 240 సీట్లు ఉన్నా ఒక్క రోజు కూడా పార్లమెంటులో రిజర్వేషన్ విషయమై ప్రస్తావించలేదని బీహార్ వోట్ చోరీ అంటూ నెల రోజులు పార్లమెంటు స్తంభింపజేసి ఇండియా కూటమి బీసీల కోసం నాలుగు రోజులు పార్లమెంటు ఎందుకు స్తంభింప చేయలేదనీ ప్రశ్నించారు.

## స్త్రీ శక్తి, ధైర్యం, స్వాతంత్ర్య స్ఫూర్తికి ఝాన్సీ లక్ష్మీబాయి ప్రతీక

### కేశవ్ మెమోరియల్ లా కళాశాల ప్రిన్సిపాల్ వాణి..



సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ఝాన్సీ లక్ష్మీబాయి కేవలం ఒక చారిత్రిక వ్యక్తి మాత్రమే కాదనీ, ఆమె స్త్రీ శక్తి, ధైర్యం, స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని కేశవ్ మెమోరియల్ లా కళాశాల ప్రిన్సిపాల్ వాణి అన్నారు. ఈ మేరకు బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ నారాయణగూడ శాఖ ఆధ్వర్యంలో కేశవ్ మెమోరియల్ లా కళాశాల లో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి జయతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశవ్ మెమోరియల్ లా కాలేజ్ ప్రిన్సిపాల్ వాణి పాల్గొని మాట్లాడారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి చూపిన ధైర్యం, దేశభక్తి, త్యాగం ఎనలేనిదన్నారు. ఝాన్సీ రాణి 1828 నవంబర్ 19న వారణాసిలో జన్మించారనీ, చిన్ననాటి నుంచే గుర్రపు స్వారీ, కుస్తీ, ఖడ్గ విద్య, విలువిద్యలో అసామాన్య నైపుణ్యం సంపాదించారన్నారు. ఈ విద్యలు ఆమెను భవిష్యత్తులో ఓ అపరాజిత యోధురాలిగా తీర్చిదిద్దాయన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ నగర కార్యదర్శి ఆకాష్, హైదరాబాద్ లా స్టూడెంట్స్ ఫోరమ్ కన్వీనర్ దీక్షిత, కార్యకర్తలు బాలాజీ, అకాంశ, వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

### చట్టరీత్య నేరం మణెమ్మ

వాయిస్ టుడే: మెట్ పల్లి ప్రతినిధి నవంబర్ 19: మెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గర్ల్స్ హై స్కూల్, ఉర్దూ మీడియం, ఎన్ యు పి ఎస్ స్కూళ్లలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మణెమ్మ,జిల్లా బాలల పరిరక్షణ విభాగ%శీ% మరియు అంగన్వాడి సూపర్వైజర్ అందరూ కలిసి బాల్య వివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం 2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.

బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా ఉన్నదని చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ శాఖ విభాగం 100, ఫోన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, స్కూల్ %ఎవీ% కాంతార, అంగన్వాడీ టీచర్. నజీమా,పద్మ, శ్రీదేవి, సి హెచ్ విజయ లక్ష్మి, చైత్ర, విజయలక్ష్మి ఏఎన్ఎం గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



## కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19 (వాయిస్ టుడే): కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం హాజరయ్యారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ జిల్లాలో 40 కిలోమీటర్ల మేర ఉందని వివరించారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూసేకరణ, అటవీ శాఖ అనుమతి ఇతర పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్సలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## స్త్రీ శక్తి దివస్ సందర్భంగా మిషన్ సాసి కార్యక్రమం

కరీంనగర్, నవంబర్ 19(వాయిస్ టుడే): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరినగర్ శాఖ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్ సందర్భంగా మిషన్ సాసి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యి మాట్లాడుతూ భారత దేశం ఎందరో వీరులను వీర మాతలను కన్న తల్లి 18 వ శతాబ్దం లో మాతృభూమి యొక్క దాస్య శృంఖలాలు చేదించడం కోసం అనేక మంది వీరులు వీర మాతలు ఈ గడ్డపై జన్మించారు అన్నారు. స్వాతంత్ర్యం సాధన కోసం తమ ప్రాణాలను తృణపాయంగా ఎంచి తల్లి భారతి పాదాల చెంత సమ్పర్పించారు. తల్లి భారతి కిరీటంలో ఒక్కో మణిల వెలిగారు అందులో అగ్రగణ్యులారు ‘మణి’ కర్ణిక అదే మన రాణి ఝాన్సి లక్ష్మీ భాయి.భారతదేశం “జోన్ ఆఫ్ ఆర్క్”గా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది అన్నారు.ప్రాంత సంఘటన మంత్రి లవన్ మాట్లాడుతూ ఝాన్సీకి రాణి. ‘లక్ష్మీబాయి అనే నేను చివరి రక్తపు బొట్టు చిందేవరకు, ఝాన్సీకి అత్యంత విధేయురాలినై, ఝాన్సీ ప్రజల సేవకు ఝాన్సీ సంస్థాన రక్షణకు, సంరక్షణకు ప్రమాణ స్వీకారం చేశారు. ఝాన్సీ రాణే కాదు అహల్యాబాయి హెూల్కర్, రాణీ దుర్గావతి, చెన్నమ్మ, రుద్రమ దేవి అబ్బక్క వంటి వీరనారులెందరో వంశపారంపర్య అధికారాన్ని అనుభవించడం మాత్రమే కాదు అసమాన ధైర్య సాహసాలతో వాళ్లేంటో నిరూపించుకున్నారు. ఇంతటి ఘనచరిత్ర భారత నారిది అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ మల్యాల రాకేష్,విభాగ్ కన్వీనర్ అజయ్,జిల్లా కన్వీనర్ విష్ణు, కిరణ్మయి, ప్రణీత్, యోగేష్,నందు, విగ్నేష్,అశ్విని, అక్షయ,సాయి నిఖిల, కావ్య, పబ్లు, వంశీ పాల్గొన్నారు






# ప్రజా యోధుల చరిత్రను విస్మరిస్తే పతనం తప్పదు

**సూర్యాపేట జిల్లాకు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ ఎస్ పి) రెండవ దశ కాలువకు బి.ఎన్ రెడ్డి పేరు పెట్టాలి..**

**వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి...**

**పలువురు వక్తలు..**

సికింద్రాబాద్, నవంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రజల విముక్తి కోరకు సర్వం త్యాగం చేసిన ప్రజా యోధుల త్యాగాలను ఆదర్శాలను విస్మరిస్తే ఎంతటి నాయకులైనా, ప్రభుత్వాలైనా పతనం కాక తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టీఎస్ డీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ లు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏఐఏ డబ్లుఎఫ్) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్లో మహాధర్నాను నిర్వహించారు.

వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో తెలంగాణ ప్రజల విముక్తి కోసం జీవితాలను అర్పించి అనేక నిర్బంధాలను అణిచివేతలను తట్టుకొని నీతిగా నిజాయితీగా విలువలకు కట్టుబడి పనిచేసిన వీర తెలంగాణ రైతాంగ ఉద్యమ యోధులను, చరిత్రను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అందుఆకు ప్రత్యక్ష నిదర్శనమే శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు ఏమాత్రం సంబంధంలేని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడమన్నారు. ఇంతకంటే సిగ్గుమాలిన చర్య మరొకటి లేదని అన్నారు. నైజాం రజాకార్ల ఆగడాలకు ఎదురొడ్డి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్య నింపి భూమి బుక్తి విముక్తి కోసం నిరంతరం పనిచేసి సాధించిన గొప్ప వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని, ఆయన నాయకత్వంలో వేలాదిమంది ఎర్ర జెండా పట్టుకుని ఎదుళ్ళెడ్డి పోరాడారని ఈ క్రమంలో తెలంగాణ ఉనికి అస్తిత్వం నిలబడిందని చెప్పారు. అందులో భాగంగానే నేటికీ తెలంగాణ ప్రాంతంలో చైతన్యం ప్రశ్నించే తత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. అలాంటి వీరుల చరిత్రను ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతరమైన బాధ్యత పాలకులపై ఉన్నది అన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చుకొని విలువలకు తిలోధకాలిచ్చి త్యాగధనుల ఆదర్శాలను విలువలను తుంగలో తొక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవరిస్తున్నదన్నారు. ఈ పద్ధతులను మానీకోకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సాగు త్రాగునీటి కోసం చట్టసభలలో వీధులలో పోరాటాల నిర్వహించి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ నిర్మాణం ద్వారా 4:30 లక్షల ఎకరాల కు సాగునిరు అందించి ప్రజలకు త్రాగునీరు అందించే కృషి చేశారని అందుకని ఆ కాలువకు బిఎన్ రెడ్డి పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాకు బి.యన్.రెడ్డి జిల్లాగా మార్చాలని ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహం, ఐదు ఎకరాలు కేటాయించి స్మృతి వనం ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న,ఏఐకేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దారపు రమేష్,హైకోర్టు న్యాయవాది నరసింహారావు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్రాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ సారు.. ఒక్కసారి ఇటు చూడండి... విద్యార్థులే వంట మాస్టర్లు..

**వడ్డన చేసేవారు విద్యార్థులే...**

**జ్యోతిరావు పూలే గురుకులం హాస్టల్‌లో ఈ దారుణం..**

**ఇది కామనే అంటున్న ప్రిన్సిపల్.**

(వాయిస్ టుడే..యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... నవంబర్ 19):- విద్యార్థులను గురుకుల హాస్టల్ లో చదివిస్తే.. ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందుతారని కలలుగన్న తల్లిదండ్రులు ఆశలు నిత్యం నిరాశలైపోతున్నాయి.. ఈ హాస్టల్లో విద్యార్థులే వంట మాస్టర్లు... విద్యార్థులే వడ్డన చేసేవారిలా మారితే..ఇగ ఏముంది.. ఇక వారు ఎలా చదువుతారని... తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలో జ్యోతిరావు పూలే గురుకులం హాస్టల్లో పాఠశాల విద్యార్థులతో వంట పనులు చేయిస్తూ వెట్టిచాకిరి చేపిస్తున్న సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులపై మండిపడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత ప్రిన్సిపాల్ ను విద్యార్థులు తల్లిదండ్రులు నిలదీయడంతో ఇదంతా కామన్.. నేను కూడా హాస్టల్లో చదువుకున్న సమయంలో ఇలాంటి పనులు చేశానని వివరించడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డిఇఓ, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కొరుతున్నారు. ఈ విషయమై సంబంధిత ప్రిన్సిపల్ వివరణ కోరెందుకు వెళ్లగా ఆయన అందుబాటులో లేరని పేర్కొన్నారు.

# ఓయూ అభివృద్ధిపై ముఖ్యమంత్రి హామీ నిలబెట్టుకోవాలి

**జార్జిరెడ్డి, పి డి ఎస్ యు...**

**ఓయూలో విద్యార్థుల భారీ ర్యాలీ...**




ఓయూ స్టూడెంట్ ఎజెండాను అమలు చేయాలని, ముఖ్యమంత్రి డిసెంబర్ పర్యటనలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో సైన్స్ కాలేజ్ నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు భారీ స్టూడెంట్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ , రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి (ఓయూ ప్రెసిడెంట్)లు మాట్లాడుతూ.. తెలంగాణలోనే ప్రఖ్యాత ప్రభుత్వ విశ్వవిద్యాలమైన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఓయూ విద్యార్థుల సమస్యలు మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీ లో పర్యటించి ఇచ్చిన హామీ ప్రకారం ఓయూ అభివృధి విద్యార్థుల కేంద్రంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ క్షేత్ర స్థాయిలో సమస్యల పై అధ్యయనం చేసి స్టూడెంట్ ఎజెండా రూపొందించిందని, దానిని అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా ఓయూ విద్యార్థులు నెల నెల ఫీజులు చెల్లించి మెస్ కొన్నుకునే దుస్థితి మారకపోవడం దారుణమని అన్నారు. తక్షణమే ఓయూ లో మెస్ డిపాజిట్ల పేరుతో ముందస్తు ఫీజులు వసూలు చేసే పద్ధతిని రద్దు చేసి, విద్యార్థులకు ఉచిత మెస్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఓయు విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రీసెర్చ్ స్కాలర్స్ కు, స్టూడెంట్స్ కు ప్రతి నెల ముఖ్యమంత్రి ఫెలో షిప్ ఇవ్వాలని, ఓయూ విద్యార్థుల స్కాలర్షిప్ ను డబుల్ చేయాలనీ డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో కోర్సు ఫీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు తగ్గించాలన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు విడుదల చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలనీ డిమాండ్ చేశారు.

ఓయు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి , విద్యార్థుల సంక్షేమం కోసం, స్టూడెంట్స్ ఎజెండా అమలు కోసం జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ దశల వారీ ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. విద్యా వేత్తలను, ప్రజా పతినిధులను, రాజకీయ పార్టీలను కలిసి ఓయూ విద్యార్థులకు మద్దతు కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఏం.వెంకటేష్, ఎస్.అంజి, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు క్రాంతి, తిరుపతి, మధు, విజయ్, మేనక, గాయత్రి ,రమ్య, సింధు, వర్షిణి,బాలకృష్ణ,పవన్,అక్బర్, నితిన్, సతీష్, లోకేష్, సదానందం, భాను ప్రకాష్, నూతన్, అశోక్,కార్తీక్,చందు, వినీల్, హర్షిణి, స్వప్న, ప్రణీత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 20 నవంబరు 2025




# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి

- అర్హులైన మహిళలకు అందజేయాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్, నవంబర్ 19 (వాయిస్ టుడే): రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి పంపిణీపై బుధవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. సీతక్క, వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టు అధికారులు తగు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఈ చీరల వల్ల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. అధికారులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

మహిళల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని సీఎం తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణతో పాటు అనేక రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, వారిని బస్సులకు యజమానులు చేయడానికి అద్దె బస్సులను కేటాయిస్తున్నామని చెప్పారు. 2034 సంవత్సరం నాటికి, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు.

### చీరల పంపిణీకి ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇందిరా మహిళా చీరల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నియోజకవర్గానికి, మండలానికి, గ్రామానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాలకు చీరలు తరలించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివరాలు సేకరించి, అర్హులైన మహిళలకు చీరలు ఇవ్వాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, డీపీఓ శర్ఫుద్దిన్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఇల్లందకుంట నవంబర్ 19 (వాయిస్ టుడే): బుధవారం రోజున దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని, ప్రధానంగా ఈమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని అన్నారు. ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 నుంచి అక్టోబర్ 31, 1984 వరకు భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా మన దేశానికి గొప్ప సేవలు అందించిన ఘనత ఆమెది అని తెలిపారు. ఇందిరా గాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు, ఆ మహా నాయకురాలి ఆదర్శంతో నేటి తరం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, పెద్ది శివ కుమార్, కల్లెం సత్యనారాయణ రెడ్డి, జిల్లెల తిరుపతి రెడ్డి, గోడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, బొమ్మ శ్రీనివాస్, కిషన్ రెడ్డి, మూడెత్తుల మల్లేశం, గోపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మీస రాజయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, బైరెడ్డి కొండాల్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, గడ్డి శ్రీనివాస్, తోడేటి కిషన్, మ్యాడద తిరుపతి రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, గొడుగు మానస, ఆరే రమేష్ రెడ్డి, గైకోటి రాజు, మంకు ఐలయ్య, భోగం పృథ్వి, గుండారపు సాయి, గూడెపు ఓదేలు, మానసాని రవి, పెద్ది అభిలాష్, మరపెల్లి వంశీ, జక్కు కుమార్, రేణుకుంట్ల రవీందర్, కంచర్ల రవి, రాజేశం, జలేందర్ రెడ్డి, తాడెం దిలీప్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు



మానకొండూర్,నవంబర్ 19(వాయిస్ టుడే):గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు.మానకొండూర్ మండలం శంషాబాద్ లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు ప్రగతి సాధిస్తాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు పాలుపంచుకోవాలన్నారు. అభివృద్ధి పనులపై ప్రజలు దృష్టి సారించినప్పుడే పనుల్లో నాణ్యతను పెరుగుతుందన్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే పనులపై ప్రజలు నిరాసక్తత చూపకూడదని ఆయన సూచించారు.సొంత భవనాలు లేని పంచాయతీలకు,అలాగే నూతన పంచాయతీలకు భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని ఆయన చెప్పారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్నదని ఆయన పేర్కొన్నారు.మానకొండూర్ మండలం వన్నారం,గట్టుదుద్దెనపల్లి గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్,పెంచాల రాజయ్య, ఆకుల నర్సింగరావు,కనుకం కుమార్, నీరడి మొగిలి, పెంచాల రంగయ్య, నాగపురి తిరుమల,కనకం సమ్మయ్య, బాకారపు సమ్మయ్య, బాకారపు రమేశ్,చెలిగంటి ఓదెలు,తాళ్లపల్లి శ్రీకాంత్,తాళ్లపల్లి కొమురయ్య,బనుక తిరుపతి, బాకారపు సంపత్, కనకం లచ్చయ్య,ఆనంద్,కవిత, ప్రసూన, పోలాడి రామారావు, గొల్లెన కొమురయ్య,తమిశెట్టి రాజేశ్, సాయిరి దేవయ్య,దుడ్డెల కుమార్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి : హుజురాబాద్ బీసీ జేఏసీ

హుజురాబాద్ నవంబర్ 19 (వాయిస్ టుడే): స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన క్రమంలో భాగంగా బుధవారం రోజు హుజూరాబాద్ పట్టణంలోని బిఎస్ఆర్ గార్డెన్స్ లో బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కన్వీనర్ గా సందేల వెంకన్న వ్యవహరించినారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తాను ఇచ్చిన మాటను నీటి మూటగా మార్చి బీసీలకు పాత రిజర్వేషన్ పద్ధతిని స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేస్తామని ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కామారెడ్డిలో డిక్లేర్ చేసిన విధంగా బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్ట ప్రకారము అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే అంతవరకు అంతం కాదు ఇది ఆరంభం అనే మాదిరిగా తమ



పోరాటాన్ని రోజురోజుకు ఉధృతం చేస్తామని

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. అదేవిధంగా బీసీల రాష్ట్ర నాయకత్వం బీసీల రిజర్వేషన్ మద్దతుగా రాష్ట్రమంతటా పర్యటించి బీసీల అందరిని చైతన్య పరచాలని కోరినారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు చిలకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం , ఉప్పు శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఎర్ర బొజ్జ నారాయణ, వక్తలు: తడికమల శేఖర్, కట్కూరి రాజేందర్, అఖిలపక్షాల మరియు ప్రజా సంఘాల నాయకులు: తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండారి సదానందం, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎనగందుల వెంకటేశ్వర్లు, తొగరు బిక్షపతి, సొల్లు బాబు, మాడుగుల ఓదెలు చల్లూరి రఘు చారి , దేవునూరి రవీందర్, రామ్ సారయ్య చిట్యాల భాను తాటిపాముల కనకయ్య, బొంగోని వెంకటయ్య చీకట్ల సమ్మయ్య , దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, ఓడ్నాల ప్రభాకర్, కే రామచంద్రం, గోస్కుల నాగమణి మధుకర్, జూపాక శివమణి గరవేణి శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

చందుర్తి/ కోనరావుపేట మండలాల్లో కొనుగోలు కేంద్రాల పరిశీలన

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 19 : రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, కట్టలింగంపేట, లింగంపేట, సనుగుల, కోనరావుపేట మండలంలోని అజ్మీరా తండా, భూక్యా రెడ్డి తండా, గొల్లపల్లి, గోవిందరావుపేట తండా, జై సేవాలాల్ తండాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## బాలుడి బలవన్మరణానికి కారకులైన వారిపై చర్యలేవి

చాత్ర యువా సంఘర్ష సమితి

(సి వై ఎస్ ఎస్ )నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్



నిర్మల్ జిల్లా ప్రతినిధి( వాయిస్ టుడే ) నవంబర్ 19: నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండలంలో గల మస్కాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు టిసి ఇచ్చినందుకు ఆ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడడం జరిగింది.ఆ బాలుడు ఆత్మహత్యకు పాల్పడి ఇన్ని రోజులు అవుతున్నా బాధ్యులైన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడానికి జిల్లా విద్యాశాఖ అధికారి మీనమేషాలు లెక్కించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనలో మొదటి నుంచి చాలా అనుమానాలు ఉన్నాయి. విద్యార్థికి టి సి ఇచ్చి పంపడం తోనే అతను అవమానంగా భావిస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డడని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలోగాని, భద్రత విషయంలోగాని చాలా జాగ్రత్తగా ఉండాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థి కి సరైన కౌన్సిలింగ్ ఇవ్వాల్సింది. అదేవిధంగా వారి పేరెంట్స్ ను పిలిపించి వారి సమక్షంలో మాట్లాడి ఉండాల్సింది. అప్పుడు వినకపోతే వాళ్ళ తల్లిదండ్రుల సమక్షంలో టిసి ఇవ్వాల్సి ఉండేది. కానీ ఉపాధ్యాయులు ఒంటెద్దు పోకడల వలె వారు అనుకున్నదే తడవుగా విద్యార్థికి టిసి ఇచ్చి పంపించడం జరిగింది. ఆ పాఠశాల ఉపాధ్యాయులు సంఘటన పట్ల ఏమాత్రం జాగ్రత్తగా ఉన్న ఈ దురదృష్టకర సంఘటన జరిగి ఉండేది కావు. సంఘటన జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా సంబంధిత మండల విద్యాశాఖ అధికారి గాని జిల్లా విద్యాశాఖ అధికారి గాని ఆ పాఠశాలను సందర్శించినట్టు వార్తలు రాలేదు. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలకు సందర్శించకపోవడానికి కారణాలు ఏంటి అనేది అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అదేవిధంగా విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మస్కాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఒక్కొక్క విద్యార్థ నుండి సుమారుగా 2000 రూపాయలు వసూలు చేస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అందరూ కూడా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు. కానీ ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఈ పేద విద్యార్థుల నుండి 2000 రూపాయలు వసూలు చేయడం అనేది చాలా బాధాకరం..అదేవిధంగా ఆ పాఠశాలకు మంజూరైన పీఎం శ్రీ నిధులు కూడా పక్కదారు కి పట్టినట్లు ఆరోపణలు కూడా ఉన్నవి. కాబట్టి వీటన్నింటి పైన కూడా జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణం విచారణ చేపట్టి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల మేము జిల్లా కలెక్టర్ గారిని మరియు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ వారిని కలిసి ఈ విషయం పైన సమగ్ర విచారణ చేయాలని ఫిర్యాదు చేయబోతున్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ మరియు ఆనంద్ జస్వంత్ పాల్గొన్నారు.

## సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత వెంగళ చిన లక్ష్మయ్య సంస్మరణ సభ

రామకృష్ణాపూర్ నవంబర్ 19 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన వెంగళ చిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అతని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి మరో ఇద్దరూ అందులకు చూపును ప్రసాదించారు. ఈ సందర్భంగా బుధవారం వారి స్వగృహంలో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఏఎస్ఐ వెంకన్న, జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మ చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీష్మాచారి మాట్లాడుతూ నేత్ర అవయవ దానాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు, 17 సంవత్సరాల నుండి నేత్ర అవయవ దానాలపై విశేష కృషి చేస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులకు ఏఎస్ఐ కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదాత లక్ష్మయ్య కుటుంబ సభ్యులు భార్య సూరమ్మ, కుమారుడు రవితేజ, కుమార్తె ,అల్లుడు రవళి, అరవింద్, తండ్రి రాములను అభినందించి ఏఎస్ఐ వెంకన్న చేతులమీదుగా జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, పాటి రాజు ,మెరుగు ప్రవీణ్, సదానందం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.





## బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ సమ్మతం కావాలి

### – రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

జమ్మికుంట నవంబర్ 19 (వాయిస్ టుడే): బీసీల హక్కులు బీసీలకే దక్కాలి, రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కుగా, కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా అమలు కావాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు.? హుజురాబాద్ మండలంలోని ఇంద్రానగర్ దినేష్ కన్వెన్షన్లో మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో 'బీసీలు హక్కులు బీసీలకే దక్కాలి' అనే నినాదంతో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.? ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ... బీసీల ప్రగతికి, సాధికారతకు రిజర్వేషన్లు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు స్థానిక సంస్థలు, చట్టసభలలో కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు కల్పించేందుకు కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన నొక్కి చెప్పారు. కేవలం విద్యా, ఉద్యోగ రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగాల్లో కూడా ఈ వర్గీకరణను అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. అన్ని స్థానాల్లో అన్ని వర్గాల మహిళలకు వారి జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమై పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాలని చిరంజీవులు కోరారు. రిజర్వేషన్లు అనేది భిక్ష కాదని, ఇది బీసీల ప్రజాస్వామిక హక్కు అని ఆయన గట్టిగా చెప్పారు. ?తమ హక్కులను సాధించుకోవడానికి బీసీలంతా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం ద్వారానే రాజ్యాంగపరమైన రక్షణతో కూడిన రిజర్వేషన్లు సాధ్యమవుతాయని అన్నారు. ?ఈ సదస్సులో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళి మనోహర్, హెచ్ఆర్ఎఫ్ నాయకులు రంగు రాజేశం, జీవన్ కుమార్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రిజర్వేషన్లపై చట్టబద్ధత సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని వక్తలు స్పష్టం చేశారు.



## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

జమ్మికుంట నవంబర్ 19 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యం లో స్థానిక గాంధీ చౌరస్తా లో మాజీ ప్రధాని, దివంగత నేత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు రాచపల్లి రాజకుమార్ మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ అని, ఈ జయంతి సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేకు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా దేశ తొలి మహిళా ప్రధాని, ధైర్య సాహసాలకు, భారతీయ మహిళా శక్తికి ప్రతీక, ఉక్కు మహిళ, జమిందారీ వ్యవస్థ రద్దు, బ్యాంకుల జాతీయకరణ, హరిత విప్లవం, భూ సంస్కరణలు, అణుశక్తి అభివృద్ధి, మహిళా సాధికారిత లాంటి ఇందిరాగాంధీ కీలక సంస్కరణలు దేశ అభివృద్ధికి నిదర్శనం అని, దేశం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా దేశానికి ప్రాణాలను అర్పించినటువంటి ఇందిరా గాంధీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినటువంటి తొలి మహిళ అని ఇందిరాగాంధీ కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి స్వప్న, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని రవి, జమ్మికుంట మండల ప్రెసిడెంట్ వీరమని పరుశురాం, ఎండి సలీం, పాతకాల ప్రవీణ్, పాతకాల అనిల్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్



కరీంనగర్ రూరల్, నవంబర్ 19 (వాయిస్ టుడే): పేదవారి ఆరోగ్య సంరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ రక్షణ కవచమని కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ అన్నారు. చింతకుంటలోని శాంతినగర్ వాసి రామకృష్ణ 32 వేలు చెక్కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందించారు.ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని అప్పుల పాలై ఇబ్బంది పడుతున్న వారిని ప్రభుత్వపరంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించడానికి ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని,ఆపదలో ఉన్నవారికి ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. వీరికి రావడానికి కృషిచేసిన కరీంనగర్ భీముడు గంగుల కమలాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిడిపి నేత కల్యాణపు ఆగయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్,నవంబర్ 19(వాయిస్ టుడే):ఇటీవల అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఎన్టీఆర్ వీరాభిమాని నగరంలోని కళ్యాడపు ఆగయ్య కుటుంబాన్ని మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చివరి శ్వాస వరకు టిడిపిలో కొనసాగిన కళ్యాడపు ఆగయ్య మంచి మనసున్న వ్యక్తిగా నాకు సుపరిచితులని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన వెంట నాయకులు గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి, స్థానిక నేతలు ఉన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



వేములవాడ, నవంబర్ 19 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు వేములవాడ పట్టణం మహంకాళి గుడి దగ్గర ఘనంగా నిర్వహించుకోవడం జరిగింద కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత నారీ శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని నడిపిన ధీరత్వం ఇందిరా గాంధీ అని వారన్నారు. సంక్షోభాలను సవాళ్లగా స్వీకరించి గెలిచిన సంకల్పం దేశ ప్రగతి పేదల అభ్యున్నతి చెరగని సంతకం భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషదాయకం ని వారన్నారు... పేదరిక నిర్మూలన చేసి పేదవారు ఉండదని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి గూడు, గూడు ఉండాలని చేసినటువంటి గొప్ప వ్యక్తులు ఇందిరా గాంధీ వారన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి ధనికులే బ్యాంకులో దాచుకోవడం కాకుండా ప్రతి ఒక్కరూ బ్యాంకులో దాచుకునే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తురాలు ఇందిరాగాంధీని వారన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు అప్పుడు ఇందిరమ్మ ఇండ్లే ఈనాడు రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈనాడు ఇందిర మైండ్లే ప్రతి ఒక్క పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తున్నటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీదని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేదల సంక్షేమాన్ని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యమని వారు అన్నారు.. రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం పరితపించ కుటుంబ గాంధీ కుటుంబమని వారు గుర్తు చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని వారన్నారు కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాది కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బో%శీ%దిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మరిపెల్లి రాజు, వలి, మైలారం రాము, రమేష్, పోకల అశోక్, తదితరులు ఉన్నారు.



## ధైర్యానికి మరో రూపం ఇందిరా గాంధీ

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్,నవంబర్ 19(వాయిస్ టుడే): మాజీ ప్రధాని,ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అవకారపు భాస్కర్ రెడ్డి తో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నేతలు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఉక్కు మహిళ భారతరత్న ఇందిరా గాంధీ ఈ దేశ ప్రధానిగా గరీబి హటావో అనే నినాదంతో ప్రతి పేదకు కూడు,గూడు, బట్ట ఉండాలని నాడు వారు చేసిన ఆలోచనతో నేడు ప్రతి వ్యక్తికి ఈ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, వారు చూపిన మార్గంలో నేడు ఈ రాష్ట్రంలో పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందని,ఆలాగే బ్యాంకుల జాతీయకరణతో పాటు అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఈ దేశం ప్రపంచంలో అగ్రగామిగా ఉండడానికి వారు చూపిన మార్గాన్ని అన్వేషిస్తూ,ఇందిరాగాంధీ ఆశయాలను నెరవేర్చడానికి నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులమైన మేమంతా వారు కన్న కలలను సాకారం చేయడానికి కంకణ బద్ధులమై పనిచేస్తామని,ఆ వీరవనిత ఉక్కు సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అన్ని రంగాలలో ముందుకు తీసుకు పోవలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు బానోతు శ్రావణ్ నాయక్,చర్ల పద్మ,అహ్మద్ అలీ,కుర్ర పోచయ్య,మడుపు మోహన్, కంకణాల అనిల్ కుమార్,వంగల విద్యాసాగర్,అబ్దుల్ రెహమాన్,ముస్తాక్ హైమద్,పొన్నం మధు,సలీముద్దీన్,నాగుల సతీష్,సుంకరి గణపతి,మూల జయపాల్, మహ్మద్ ఆమెర్,మహేష్,మహమ్మద్ చాంద్,షబానా మహమ్మద్, మెరాజ్, నెల్లి నరేష్,కొలగాని అనిల్,జొన్నల రమేష్,రాచర్ల పద్మ,గడ్డం శ్రీరాములు, వసీం,అజ్మత్ హుస్సేన్,జూపాక సుదర్శన్,శంకర్,గంగుల దిలీప్, పుష్ప,తోట అంజయ్య, పాల్గొన్నారు

## ఐ.డి.ఓ.సి నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్



కరీంనగర్, నవంబర్ 19(వాయిస్ టుడే):సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్ బిల్డింగ్)నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కార్యాలయం చుట్టూ చేపట్టిన మౌలిక సదుపాయాలను పర్యవేక్షించారు. వసతులు, సదుపాయాల కల్పనలో అధికారులకు పలు సలహాలు ఇచ్చారు.సూచనలు చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యంగా చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## పకడ్బందీగా వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అమలు: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్,నవంబర్ 19 (వాయిస్ టుడే): తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని,తద్వారా వయోవృద్ధులకు న్యాయం అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అక్టోబర్ 1న ఎన్నికల షెడ్యూల్ కారణంగా నిర్వహించాల్సిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళలు,పిల్లలు, వికలాంగులు,వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం ద్వారా వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది వయోవృద్ధుల సమస్యలకు సంబంధించి 200 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. వారి సామాజిక భద్రతకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేసిన పలువురిని జిల్లా కలెక్టర్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి,మోసం అంజయ్య, అడ్వకేట్ ఎర్రం రాజిరెడ్డి పాల్గొన్నారు.

# హాలో మాల – చలో ఢిల్లీ

– రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ విజయవంతం చేద్దాం.

– జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజన్న సిరిసిల్లా జిల్లా ఇంచార్జ్, మేడి అంజయ్య



పోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 19: రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు , రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్ మూలే, చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్

బుధవారం బోయినపల్లి, మండల అధ్యక్షులు ర్యాకం రాజేష్ , బోలుమాళ్ళ శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు, మండల మాల సభ్యులు కాడే భాస్కర్, నీరటి ప్రదీప్ కుమార్, యాద రామస్వామీ, మందాల వంశీ, జంపుక ఆనంద్, మండల నరేష్, యాద ఈశ్వర్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 20 నవంబరు 2025





# ప్రజా సంక్షేమానికి అగ్ర ప్రాధ్యాన్యతనిస్తున్న ప్రజా ప్రభుత్వం

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి చేప పిల్లలు పంపిణీ**

**ప్రతి కుటుంబానికి అండగా ప్రజా ప్రభుత్వం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**బోయినిపల్లి మండల అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రజల్లో విశ్వాసం పెంచుతున్న ఎమ్మెల్యే సత్యం**

**పలు గ్రామాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన – అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలలో హాజరు**

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 19: చొప్పదండి నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం బలం చేకూరుస్తున్నారు. బుధవారం బోయినిపల్లి మండలంలో వరుసగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా మమేకమై సేవల పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని వివరించారు.

### మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి దిశగా

బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేర్) వద్ద మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో రెండు లక్షల చేప పిల్లల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, చేప పిల్లలను జలాశయంలో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మత్స్యకార కుటుంబాల జీవనోపాధి బలపడేందుకు ప్రభుత్వం చేపడుతున్న చేప పిల్లల పంపిణీ వంటి చర్యలు ఎంతో ఉపయుక్తం.చొప్పదండి నియోజకవర్గంలో మత్స్యకారుల ఆర్థిక స్థిరత్వం కోసం మరింత సహాయం అందించడానికి కట్టుబడి ఉన్నాం" అన్నారు.

### కళ్యాణలక్ష్మీ – షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తదుపరి బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్, సిఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 57 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, 23 గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, "సామాజిక న్యాయం, ఆర్థిక భద్రతుఇవి మా ప్రభుత్వ లక్ష్యాలు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం" అని అన్నారు.

### రైతు భీమా

రైతు భీమా పథకం కింద మరణించిన ముగ్గురు రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నామినీలకు ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే స్వహస్తాలతో అందజేశారు. రత్నంపేటకు చెందిన గడ్డి లచవ్వ, అనంతపల్లికి చెందిన తొడేటి మల్లయ్య, కొదురుపాకకు చెందిన సిద్ధాంతి నాగరాజు కుటుంబాలకు ఈ సాయం అందింది. రైతు కుటుంబాలకు అండగా నిలబడటం తమ ధర్మమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### సెస్ పక్షాన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా

అలాగే గత మే నెలలో నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటనపై సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్‌తో కలిసి కుటుంబ సభ్యులకు సెస్ సంస్థ పక్షాన రూ.5 లక్షల విలువగల ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేశారు. "పౌరుల ప్రాణాలు విలువైనవి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రజా సమస్యలకు అండగా నిలుస్తూ, సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శనలు ప్రజల్లో విశ్వాసాన్ని మరింతగా పెంచుతున్నాయన్నారు. అంత ముందు నీలోజి పల్లిలో స్వచ్ఛభారత్ స్కీం లో భాగంగా నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ టాయిలెట్స్ లకు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సురేష్, ఎంపీ ఓ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్ట పల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, మాజీ ఎంపీపీ వేణుగోపాల్, బోలుమల శంకర్ ,కౌడగానీ వెంకటేష్, నాగుల వంశీ,సంభలక్ష్మి రాజం, ఏనుగుల కనకయ్య, సువిన్ యాదవ్ ,జోగు రవీందర్, జంగం అంజయ్య, నల్లమోహన్, శాలివాహన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

ఝరాసంగం నవంబర్ 19 : ఝరాసంగం జహీరాబాద్ పట్టణంలో మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు, కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మొహమ్మద్ ఇనాయత్ అలీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం వారు ఆమె దేశాభివృద్ధి, జాతీయ భద్రత, సామాజిక సమానత్వం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన ప్రజాసేవా మార్గంలోనే ముందుకు సాగుతామని, సమాజానికి సేవ చేయడంలో తమ కట్టుబాటును మరోసారి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



హుస్నాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు భారత దేశ మాజీ ప్రధాని ఉక్కు మహిళా శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని క అంబేద్కర్ చౌరస్తా లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంక చందు పార్టీ శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ అని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.గరీబి హటావో నినాదంతో పేదరిక నిర్మూలన కు విశేష కృషి చేసిన ఉక్కు మహిళ.20 సూత్రాల పథకాలతో ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన దిశాలి..ఆమె శక్తి ధైర్య సాహసాలతో ప్రతిపక్షాల చేత కూడా దుర్గామాతగా కీర్తింపబడిన ఉక్కు మహిళ భారత దేశ మొదటి మహిళా ప్రధాని దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనితభారతరత్నస్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బంక చందు క్రీడల నియోజకవర్గ ఇన్చార్జ్ వెన్నె రాజు మాజి కౌన్సిలర్ వల్లపు రాజు కోమటి సత్యనారాయణ పెరుమాండ్ల నరస గౌడ్ మైదం శెట్టి వీరన్న బూరుగు కృష్ణస్వామి వద్దేపల్లి వెంకటరమణ బిక్య నాయక్ బత్తుల రవీందర్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మారుపేరు ఇందిరా పాలన

### ఇందిరా గాంధీ స్ఫూర్తి తో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన



వాయిస్ టుడే ఝరాసంగం, నవంబర్ 19: ఝరాసంగం మండలం సింగీతం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న, స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళి ఘనత నివ్వారు. ఈ సందర్భంగా రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి అయిన ఇందిరా గాంధీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని అన్నారు. దేశ సేవను తన జీవిత లక్ష్యంగా చేసుకుని ఉక్కుమహిళగా పేరు గాంచిన ఆమె సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## హుస్నాబాద్‌లో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

### ప్రాణాలతో బయటపడ్డ వృద్ధ దంపతులు

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 20 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన ఘటన పట్టణంలోని పద్మశాలీ కాలనీలో చోటుచేసుకుంది. కాలనీవాసులు అందించిన సమాచారం మేరకు హుస్నాబాద్ పట్టణంలోని పద్మశాలి కాలనీలో తోపుడు బండి కార్మికుడిగా పనిచేస్తున్న గీ కురు కనకయ్య భార్య లక్ష్మీ తో కలిసి జీవనం సాగిస్తున్నారు మంగళవారం రోజున అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సృహలోకి వచ్చిన వృద్ధ దంపతులు బయటకు వచ్చి అర్ధనాదాలు చేయగా గృహ అవసరాలకు ఉపయోగించే వాటర్ మోటార్స్ తో బకెట్లతో మంటలను ఆర్పి వేశారు జరిగిన అగ్ని ప్రమాదంలో గృహ ఉపయోగకరమైన వస్తువులు బట్టలు సైకిల్లు పిండి బస్తాలు బియ్యం తదితర వస్తువులు దగ్ధమయాయని జరిగిన ఘటనలో సుమారు రెండు లక్షల రూపాయల నష్టం వాటికిందని గీకరు లక్ష్మి బోరున విలపించింది కోరినాలు చేసుకునే బ్రతికే తమకు నష్టం వాటిలిందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని లక్ష్మీ కనకయ్య కన్నీటి పర్యంతమయ్యారు.ద



## కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం లో జిల్లా కబడ్డీ అసోసిషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా జూనియర్ కబడ్డీ శిక్షణ శిబిరాన్ని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కబడ్డీ మ్యాటును రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో క్రీడాకారులు ముందుకు వస్తే రాష్ట్ర స్థాయిలో క్రీడలను నిర్వహించడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు..ఇటీవల క్రికెట్ క్రీడాకారులకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానాలు కేటాయించడం జరిగిందన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 19: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ జిల్లాలో నమోదవుతున్న కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ, శాఖలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, శాఖలు నిరంతర పర్యవేక్షణతో కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో దీనిని మరిన్ని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలకు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతను మాదకద్రవ్యాల అలవాటు వైపు మళ్లకుండా ఆరోగ్యకరమైన దిశలో నడిపేందుకు శని, ఆదివారాల్లో క్రీడా కార్యక్రమాలు, జుంబా డాన్స్, ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పాల్వంచలోని శ్రీనివాస గుట్టలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం చేపట్టి, అక్కడ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీశాఖ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం వనవిహారాల్లో కుటుంబాలు, పిల్లలు ఉపయోగించే సౌకర్యాలను మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు కనిపించిన వెంటనే సమాచారాన్ని పోలీసులకు చేరవేసి తక్షణ చర్యలు నిర్ధారించాలని తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, వారికి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ–అడిక్షన్ సెంటర్ల పనితీరును బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపుల్లో ఔషధాల స్టాక్ వివరాలను ప్రతి నెల క్రమం తప్పకుండా తనిఖీ చేసి, అక్రమ విక్రయాలను అరికట్టాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు. ఇంటర్ కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై చైతన్యం పెంచాలని సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా సాగు చేపట్టిన, సరఫరా చేసిన ఆ వివరాలను 1908 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు.



## 58వ జాతీయగ్రంథాలయ వారోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 19: జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జాతీయమహిళా కార్యక్రమాన్ని నిర్వర్తించాము మహిళలకు ముగ్గుల పోటీ, గోరింటాకు పోటీ మహిళలకు విద్యార్థులకు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెల్లా అరుణ సేఫ్టీ ఉమెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నరు. నేడు సమాజంలో మహిళలకు భద్రత లేదని చిన్నపిల్లల దగ్గర నుంచి వారి వరకు ప్రతి ఒక్కరూ వారికి వారే రక్షణను కల్పించుకోవాలని మనోధైర్యంతో ఉండాలని ధైర్యం కోల్పోవద్దని ఆలకి సపోర్టింగ్ గా పోలీస్ డిపార్ట్మెంట్ భరోసా ఉందని ఒక మహిళ ఒక మహిళ చదవడం వల్ల కుటుంబంతో పాటు సమాజంలో కూడా ఒక మంచి స్థానం ఉంటుందని మహిళల ముందుకు రావాలని ప్రతి రంగంలో మహిళలు రాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ముగ్గుల పోటీలో న్యాయ నిర్ణయతగా చించిపెల్లి హై స్కూల్ సబిత ప్రధాన ఉపాధ్యాయురాలు పాల్గొని అందంగా గోరింటాకు పెట్టిన విజేతులను నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు మణి మృదుల, గ్రంథ పాలకులు మధుబాబు అనే రుక్మిణి సిబ్బంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాఠకులు పాల్గొన్నారు తదనంతరం 108 వ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




## ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేసిన తాడిపర్తి విజయలక్ష్మి,ఆదుర్తి హరిత

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి నవంబర్ 19: భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా కాంగ్రెస్ నూతనంగా ప్రవేశ పెట్టిన నారి న్యాయ్ పథకంలో భాగంగా జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశానుసారం జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని 24వ వార్డులో మెటుపల్లి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు 24వ ఇంచార్జ్ ఆదుర్తి హరిత ఆధ్వర్యంలో చదువుకునే విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా చదువుకునే విద్యార్థినులకు ప్రతి నెల నెల సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ 2 లక్షలు నగదు బదిలీల అమలు చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 19: గొర్రెల మేకల పెంపకం దారులు సంఘం జిల్లా కమిటీ సమావేశం పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి అమ్మ ఫంక్షన్ హాల్ మల్లెబోయిన లింగన్న అధ్యక్షతన సమావేశం లో మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి కాత్రాల తిరుపతిరావు మాట్లాడుతూ గొర్రెల రెండో విడత గొర్ల గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేసి గొర్రెలు మేకల పెంపకం దారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకుంటే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి లో జరిగిన బిసి డిక్లరేషన్ లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్లు పంపిణీ చేయకుండా డీడీలు కట్టించుకుని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేసింది మేము అధికారంలోకి వస్తే గొల్ల కురుమల అందరికీ గొర్ల పంపిణీ అమలు చేస్తామని ప్రకటించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత గొర్ల పంపిణీ కోసం కట్టిన డిడిలను వాపస్ చేసి చేసిందని ఆయన అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుజాతనగర్ మండలం లో డిసెంబర్ 7వ తేదీన జరిగే గొర్రెల మేకల పెంపకం దారులు సంఘం జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.